విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 09-10-2025 | సంపుటి : 11 | సంచిక : 238 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**మంటల్లో ఆరుగురు దుర్మరణం**
**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**
**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**
**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**




కోనసీమ,అక్టోబర్8: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

**ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు**
**ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు**
**తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ**



ముంబై,అక్టోబర్8(ఆర్ఎన్ఎ): 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు.

## పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**



అమరావతి,అక్టోబర్8: కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

## రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

**వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం**
**రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్**



అమరావతి,అక్టోబర్8: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఎరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ÷ూఎఖ:ల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## జగన్ కోట్ల రూపాయులు దోచుకున్నారు..


పశ్చిమ గోదావరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకెళ్తోందని జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను బ్యాంకులో జగన్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. లబ్ధిదారుల నెత్తిన జగన్ అప్పుల భారం మోపారని విమర్శించారు.

టిడ్కో గృహాలలో మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు.వైసీపీ గత ప్రభుత్వంలో మున్సిపాలిటీల నిధులను సైతం దారి మళ్లించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. పట్టణాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. కల్తీ లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా జగన్ సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని మంత్రి రామానాయుడు ధ్వజమెత్తారు.

## స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

**జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు**
**ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా**

న్యూఢిల్లీ,అక్టోబర్8: దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్



గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రంజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ఏపీ ప్రజలకు అలర్ట్..
## మరోసారి భారీ వర్షాలు..



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్లు ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు.ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 09-10-2025

## భారత్ వైపు చూస్తున్న ప్రొఫెషనల్స్

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ డోనల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం అక్కడ ఉంటున్న నిపుణులైన భారతీయుల్ని వెనక్కి తీసుకురావచ్చన్న ఆలోచనను ఇక్కడి పాలకుల్లో కల్పించింది.విదేశాల్లో ఉంటున్న భారతీయులు స్వదేశానికి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండే అధికారి ఒకరు చెప్పారు.హెచ్1బీ వీసాలు అమెరికాకు ఉపయోగపడతాయని, వాటి దరఖాస్తు ఫీజు పెంచడం వల్ల అంతర్జాతీయ ప్రతిభను భారతదేశంవైపు ఆకర్షించే అవకాశం ఏర్పడుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యుడొకరు చెప్పారు.30 ఏళ్లుగా టెక్నాలజీ, మెడికల్, ఇతర ఇన్నోవేటివ్ రంగాలలో భారత్ నుంచి వలస వెళ్లిన అత్యంత ప్రతిభావంతులైన నిపుణులను రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ద్వారా తిరిగి రప్పించాల్సిన సమయం ఆసన్నమైంది.అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో వలసదారులు, ముఖ్యంగా భారతీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు ప్రవాసులను ఈ దిశగా ఆలోచించేలా చేస్తోందని చెప్పడానికి కొన్ని సంఘటనలు ఉన్నాయి.అయితే లక్షల మందిని బెల్లేవ్ నుంచి బెంగళూరు తీసుకురావడం చెప్పినంత తేలిక్కాదని కొంతమంది నిపుణులు అన్నారు.అమెరికా తర్వాత.. యూరప్, ఆస్ట్రేలియాలోనూ భారతీయులకు నిరసనలు ఎందుకు ఎదురవుతున్నాయి?20 ఏళ్ల కిందట అమెరికాలో స్థిరపడిన కొంతమంది భారతీయుల్లో నితిన్ హాసన్ ఒకరు. గతేడాది ఆయన బెంగళూరు రావాలని హఠాత్తుగా నిర్ణయం తీసుకున్నారు.అయితే అదంత తేలికైన నిర్ణయం కాదు. ఎందుకంటే, మెటాలో లక్షల రూపాయల జీతాన్ని వదులుకుని భారత్‌లో అనిశ్చితిలో ఉన్న స్టార్టప్‌ల రంగంలోకి వెళ్లాలని తీసుకున్న నిర్ణయమది.సొంతంగా ఏదో ఒకటి చేయాలని అనుకునేవాడిని. అయితే వలసదారుడిగా అమెరికాలో అందుకు నాకున్న స్వేచ్ఛ చాలా తక్కువ" అని ఆయన చెప్పారు.ఆయన భారత్ తిరిగొచ్చిన తర్వాత రెండు స్టార్టప్‌లు ప్రారంభించారు. ఇందులో అమెరికాలో స్థిరపడిన భారతీయులు "స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే భావోద్వేగ, ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్లను అధిగమించడంలో సాయపడే బీ2ఐ (బ్యాక్2 ఇండియా) అనే ప్లాట్‌ఫామ్ కూడా ఉంది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక వలసదారులతో వ్యవహరిస్తున్న తీరు చూసి, అమెరికా వెళ్లాలని భావిస్తున్న అనేకమంది తమకు ఫోన్ చేస్తున్నారని, హెచ్1బీ గొడవల వల్ల ఇది ఇంకా పెరగవచ్చని ఆయన బీబీసీతో చెప్పారు.తమకు ఇకపై గ్రీన్ కార్డు రాకపోవచ్చని అనేకమంది నిపుణులు భావిస్తున్నారు. బ్యాక్2 ఇండియాను సంప్రదిస్తున్న వారి సంఖ్య పెరిగింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన తర్వాత మాకు వచ్చే కాల్స్ మూడురెట్లు పెరిగాయి. గత 6 నెలల్లో 200 మందికి పైగా ఎన్ఆర్ఐలు, తిరిగి రావడానికి ఉన్న అవకాశాల గురించి అడిగారు'' అని హసన్ చెప్పారు.అమెరికా యూనివర్సిటీల్లో భారతీయ ప్రతిభావంతుల కోసం వెదుకుతున్న వాళ్లు ఈ మార్పు నిజమేనంటున్నారు."ఐవీ లీగ్ యూనివర్సిటీల్లో చదువుతూ, చదువు పూర్తైన తర్వాత ఇండియా వెళ్లిపోవాలని భావిస్తున్న విద్యార్థుల సంఖ్య ఈ సీజన్‌లో 30శాతం పెరిగింది" అని బీడీఓ ఎగ్జిక్యూటివ్ సెర్చ్ సీఈఓ శివానీ దేశాయ్ చెప్పారు.ఈ అనిశ్చితి భారత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అమెరికాలో తమ కెరీర్ గురించి తీవ్రంగా ఆలోచించేలా చేస్తోందని ఆమె అన్నారు."అనేకమంది ఇప్పటికే ఇక్కడ స్థిరపడినప్పటికీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర సీనియర్ మేనేజర్లు భారత్‌కు వెళ్లిపోవడాన్ని సీరియస్‌గా ఆప్షన్‌గా భావిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది'' అని దేశాయ్ చెప్పారు.భారత్‌లోని బహుళజాతి కంపెనీల రిమోట్ కార్యాలయాలు లేదా గ్లోబల్ కేపబలిటీ సెంటర్లు (జీసీసీ) పెరిగాయి. ఈ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉండటం కూడా సొంత దేశానికి వెళ్లాలనుకునే భారతీయుల ఆలోచనకు బలం చేకూరుస్తోంది.టెక్ నిపుణులకు అమెరికా ద్వారాలు మూస్తే, ఈ కార్యాలయాలు అలాంటి నిపుణులకు కేంద్రంగా మారవచ్చు. దీని వల్ల జీసీసీలు ప్రతిభావంతులకు మరింత ఆకర్షణీయంగా మారతాయని అస్సెట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ తెలిపింది.అమెరికాకు వలస వెళ్లిన మేథో సంపత్తిని తిరిగి తీసుకు రావడానికి ప్రభుత్వం వైపు నుంచి సీరియస్‌గా ప్రయత్నం జరగాలని, అయితే ప్రస్తుతం అది కనిపించడం లేదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహాదారుగా పని చేసిన సంజయ్ బారు చెప్పారు."తాను వెనక్కి రప్పించాలని భావిస్తున్న అగ్రశ్రేణి శాస్త్రవేత్తలు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను విదేశాలకు వెళ్లి గుర్తించాలి. ఈ ప్రయత్నం ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నుంచి జరగాలి'' అన్నారు.అంతరిక్షం, అణు సాంకేతికతవంటి రంగాలలోని ప్రతిభావంతుల్ని స్వదేశానికి తీసుకురావడానికీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేయడానికీ భారత తొలి ప్రధాని నెహ్రూ ఆ రోజుల్లో ఇలాగే చేశారని సంజయ్ బారు గుర్తు చేశారు.ఇక్కడి ప్రతికూలతలు అంటే చట్టపరమైన నిబంధనలు, అధికార యంత్రాంగపు నిర్లక్ష్య వైఖరి, వ్యాపారానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించకపోవడం వంటివి దశాబ్దాలుగా సంపన్నులు, అధిక సంపాదన కలిగిన భారతీయులు వలస వెళ్లిపోవడానికి ప్రధానమైన కారణాలు.2020 నుంచి దాదాపు 5 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు పౌరసత్వం వదులుకోవడం, ఇతర దేశాలలో స్థిరపడుతున్న మిలియనీర్లు అధికంగా ఉన్న టాప్ 5 దేశాలలో భారత్ కూడా ఒకటి.విదేశాల్లో ఉన్న భారతీయులను తిరిగి తీసుకు వచ్చే విషయంలో ప్రభుత్వం నిజంగా సీరియస్‌గా ఉంటే, అనేక అడ్డంకులను తొలగించాలని హాసన్ అన్నారు.ఇందులో సరళమైన పన్నుల విధానం, స్పెషల్ స్టార్టప్ వీసాలవంటి ప్రోత్సాహకాలతోపాటు, మౌలిక సదుపాయాలు, పెరిగిపోతున్న పట్టణ రద్దీ వంటి సమస్యలను కూడా పరిష్కరించాల్సి ఉంటుంది.

# ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

పాట్నా, అక్టోబరు 8, బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.బిహార్‌లో నవంబర్ 6న మొదటి దశలో 18 జిల్లాల్లోని 108 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ బిహార్‌లోని కొన్ని ముఖ్య నియోజకవర్గాలు చేరుతాయి. దర్భంగా, ఆరా, బిహార్‌షరీఫ్, నలంద, బక్సర్, చాప్రా, పట్నా వంటి ప్రాంతాలు ఇక్కడ భాగస్వామి. ఈ జిల్లాలు బీజేపీ, జేడీయూ కలిసి బలమైన పట్టు కలిగిన ప్రదేశాలుగా పరిగణించబడతాయి. రెండో దశలో, నవంబర్ 11న 20 జిల్లాల్లోని 120 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రక్సాల్, సుపౌల్, కటిహార్, కిషన్‌గంజ్, పూర్ణియా వంటి సరిహద్దు జిల్లాలు ఇక్కడ ప్రధానంగా ఉంటాయి, ఇవి ముస్లిం జనాభా ఆధిక్యత కలిగిన ప్రాంతాలు. మొత్తంగా రెండు విడతల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ విభజన ప్రథమ దశలో ఎన్‌డీఏకు అనుకూలంగా, రెండో దశలో మహాఘట్‌బంధన్‌కు అవకాశాలు కల్పిస్తుందని విశ్లేషకులు అంచనా.బిహార్‌లో రెండు కూటములు ప్రధానంగా ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ (బీజేపీ?జేడీయూ), ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ (ఆర్‌జేడీ?కాంగ్రెస్). ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అంచనా. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, సీటు పంపిణీలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ కసరత్తు కూటముల మధ్య సమతుల్యతను పరీక్షిస్తుంది. ఎల్‌జేపీ విభజన, ఈ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఫలితంగా, చిన్న పార్టీలు ఓట్లను చీల్చే అవకాశం పెరిగింది.ప్రీ పోల్ సర్వేలు ఎన్‌డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య సమాన పోటీని సూచించాయి, అయితే మహాఘట్‌బంధన్‌కు స్వల్ప ఆధిక్యం (52%) ఎన్డీఏకు (38%) ఉందని ఒపీనియన్ పోల్స్ చెప్పాయి. కానీ సెప్టెంబర్ నుంచి పరిస్థితి మారింది. నీతీష్ కుమార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ, ఓటర్ల మనసులను ఆకర్షించాయి. మహిళల ఖాతాల్లో ఆగస్టు?సెప్టెంబర్‌లో బదిలీలు సమయానికి చేయబడటం, యువతకు రూ.10 వేల సహాయ పథకం ప్రారంభం వంటివి ఈ మార్పుకు మూలం. నీతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా భావోద్వేగ సానుభూతి ఉండటం వల్ల, కూటమి మార్పులు జరిగినా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇది ఎన్‌డీఏకు మొత్తం బలాన్ని పెంచుతూ, పోటీని ఒక్కసారిగా మలుపు తిప్పుతోంది.బిహార్ ఎన్నికలు కుల ఆధారిత ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతాయి. మహాఘట్‌బంధన్‌కు ముస్లిం సమాజం (17%), యాదవులు (14%) ప్రధాన మద్దతు. అయితే చదువుకున్న యువ యాదవులు స్వల్పంగా ఎన్‌డీఏ వైపు మొగ్గు చూపవచ్చు. ఎన్‌డీఏ వైపు అగ్రవర్ణాలు, ఓబీసీలు బలంగా ఉంటారు. దళితులు (20%)లో మూసహార్ కమ్యూనిటీ (5%)కు హిందుస్తాన్ అవామీ మోర్చా, ఆర్‌జేడీ, ఎల్‌జేపీ (ఇది రెండు భాగాలుగా విభజించబడి, ఒకటి కాంగ్రెస్‌తో, మరొకటి బీజేపీతో) మద్దతు ఉంది. చమార్ సమాజం మహాఘట్‌బంధన్‌కు సానుకూలం. ఈ స్పష్టమైన విభజనల మధ్య తటస్థ ఓటర్లు, చిన్న పార్టీల ప్రభావం కీలకం. జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిశోర్) మద్దతు 10% నుంచి 6%కి తగ్గడం, ఎన్‌డీఏకు అనుకూలం. ఆప్ అన్ని స్థానాల్లో పోటీ ప్రకటించడం వల్ల ఓట్లు చీలే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు విభజించబడితే, జేడీయూ?బీజేపీ కలిసి మెజారిటీ సాధించవచ్చు.ఇక ఇప్పటి వరకు మోదీ రంగంలోకి దిగలేదు.

ఆయన కూడా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నాలుగైదు సభలు నిర్వహించే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం చాలా రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో కూడా అదే నినాదంతో ముందుకు సాగే అవకాశం ఉంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోదీ వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత మారుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 67 స్థానాలు 3 వేల ఓట్ల మెజారిటీతోనే నిర్ణయించబడ్డాయి, ఇది ఈసారి కూడా హోరాహోరీ పోటీ సూచిస్తోంది. తటస్థ ఓటర్లు తగ్గుతున్న నేపథ్యంలో, పథకాలు, నాయకుల ఇమేజ్ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. మొత్తంగా, ఎన్‌డీఏకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నా, మహాఘట్‌బంధన్ సరిహద్దు ప్రాంతాల్లో బలపడితే సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ ఎన్నికలు బిహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తాయని అంచనా.

## మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

ముంబై, అక్టోబరు 8, ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తే ముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది.బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2



లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. "ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని" నిపుణులు పేర్కొంటున్నారు.

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి

హైదరాబాద్, అక్టోబరుచ8, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కన్నా ఎక్కువగా జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి సారించారు. తెలంగాణలో సంఖ్యాపరంగా పార్టీలు ఎక్కువే. కానీ ప్రధాన పోటీ జరిగేది మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్యనే. అయితే జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో డైరక్ట్ పాలిటిక్స్ అసలు కనిపించడం లేదు. అన్నీ తెర వెనుక రాజకీయాలే కనిపిస్తున్నాయి. పార్టీల గెలుపు వెనుక రాజకీయ సమీకరణాలే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ఇతర పార్టీల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. మజ్లిస్ పార్టీతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ పార్టీ మద్దతు తమకే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కానీ మజ్లిస్ వైపు నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. మజ్లిస్ విధానం ప్రకారం ఆ పార్టీ ఎవరికి బహిరంగంగా మద్దతు ప్రకటించదు. కానీ లోపాయికారీ మద్దతు మాత్రం ఇస్తూ ఉంటుంది. సాధారణంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో సన్నిహితంగా ఉండి పొలిటికల్ ఫిక్సింగ్ చేసుకుంటారు. తమ అడ్డా అయిన పాతబస్తీలోకి ఎవరూ రాకుండా.. బయట వైపు ఆయా పార్టీలకు మద్దతు ఇస్తూంటారు. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీకి అదే సహకరించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి తమకు సహకరిస్తారని అనుకుంటున్నారు. మజ్లిస్ 2014లో జూబ్లిహిల్స్ లో పోటీ చేసింది. రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత బీఆర్ఎస్ కుక సహకారంలో భాగంగా 2018, 2023 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇప్పుడు కూడా పోటీపై ఎలాంటి ప్రకటన చేయలేదు కాబట్టి కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ పాత పరిచయాలతో బీఆర్ఎస్ కూడా మజ్లిస్ మద్దతు కోసం ప్రయత్నిస్తోంది. మరో వైపు ఉపఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ సిరియస్ గా దృష్టి సారించలేదు. గతంలో ఎప్పుడు ఉపఎన్నికలు జరిగినా.. పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే అన్నట్లుగా ఉండేది. దుబ్బాక, హు?జరాబాద్, మునుగోడు వంటి చోట్ల ఇదే జరిగింది. కానీ జూబ్లిహిల్స్ కు వచ్చే సరికి ఆ పార్టీ నెమ్మదిగా ఉంది. అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఎన్డీఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం పార్టీకి జూబ్లిహిల్స్ లో బలం ఉంది. అందుకే ఆ పార్టీ మద్దతు కోసం కూడా బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో కేటీఆర్ లోకేష్ తో సమావేశమయ్యారన్న ప్రచారం జరిగింది. మాగంటి గోపీనాథ్ టీడీపీ నేత. దశాబ్దాల పాటు టీడీపీలో ఉన్నారు. ఆయన సతీమణి కే టిక్కెట్ ఇచ్చారు కాబట్టి టీడీపీ క్యాడర్ సహకరిస్తుందని అనుకుంటున్నారు. ఇదే అనుమానాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కూడా వెలిబుచ్చారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పూర్తిగా అర్బన్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు గేమ్ ఛేంజర్ గా ఉన్నారు. అదే సమయంలో ఇతర వర్గాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ గట్టిగా తలపడే అవకాశాలు ఉన్నాయి. మిగతా పార్టీలు పోటీలో ఉంటాయా.. పోటీలో లేకపోతే ఎవరికి ప్రత్యక్షంగా లేదా .. పరోక్షంగా సపోర్టు చేస్తాయన్నది ఎన్నికల ఫలితాలను తేల్చనుంది. అందుకే అన్న ?రాజకీయ పార్టీలు తెర వెనుక ప్రయత్నాల్లో బీజీగా ఉన్నాయి.

## పోటీ చేసే అభ్యర్థులకు ఈసీ గైడ్ లైన్స్

నిజామాబాద్, అక్టోబరు 8, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. మొత్తం 5 దశల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలకు ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని షెడ్యూల్ విడుదల చేశారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం ఉంది. అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం పోటీ చేయవచ్చు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో అభ్యర్థి ఓటు హక్కు కలిగి ఉండాలి. మతసంబంధమైన సంస్థల చైర్మన్లతో పాటు సభ్యులకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు మినహా ఇతర ఉద్యోగులు పోటీకి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వారు, శిక్ష విధించిన తేదీ నుంచి 5 సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హులవుతారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీ చేసేందుకు అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (కాంట్రాక్టర్లు) స్థానిక ఎన్నికల్లో అనర్హులు అవుతారు. స్థానిక సంస్థల అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ధారించింది. జడ్పీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.1.5 లక్షలు ఖర్చు చేయవచ్చు. ఇక 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ.2.5 లక్షల వరకు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే రూ.1.5 లక్షల వరకే ఖర్చు చేయాలని ఈసీ పేర్కొంది. అలాగే 5000 కంటే జనాభా ఎక్కువ ఉన్న పంచాయతీలో వార్డు సభ్యుడు రూ.50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే గరిష్టంగా రూ.30 వేలు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు తప్పనిసరిగా తమ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాలి. దాంతో పాటు ఎన్నికల ఖర్చుల వివరాలు ఇవ్వాలి. అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు తమ అర్హతలు, క్రిమినల్ చరిత్ర, ఆస్తులతో పాటు అప్పులు, చదువు వివరాలపై సెల్ఫ్ డిక్లరేషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి. ఒక్క వివరాలు లేకపోయినా నామినేషన్ రిజెక్ట్ అవుతుంద. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీచేసే కేటగిరీని బట్టి డిపాజిట్ చేయాలి. జడ్పీటీసీ అభ్యర్థి (జనరల్?) అయితే రూ.5 వేలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు అయితే రూ. 2,500 డిపాజిట్ చేయాలి. ఎంపీటీసీ అభ్యర్థులు రూ.2,500 (జనరల్).. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250.. సర్పంచ్ ?అభ్యర్థి జనరల్ అయితే రూ.2 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1000.. వార్డు సభ్యుడు జనరల్ అయితే రూ.500.. ఎస్సీ, ఎస్టీ, బీసీలు యితే రూ.250 డపాజిట్ చేయాలి. అభ్యర్థులు పంచాయతీల పన్ను బకాయిలతో పాటు కరెంట్? బిల్లులు చెల్లించి రసీదులు తీసుకోవాలి. ముఖ్యంగా అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికెట్స్ తీసుకుని ఉండాలి.

## పార్టీకి ఇబ్బందిగా మారిన మంత్రుల గొడవలు

హైదరాబాద్, అక్టోబరు 8,కాంగ్రెస్ పార్టీకి శత్రువుల ఎవరూ ఉండరు. ప్రత్యర్థులు కూడా ఎవరూ ఏమీ చేయలేరు. కానీ కాంగ్రెస్ ఓటమికి మాత్రం కారణం ఆ పార్టీనేతలేనని చెప్పాలి. జనం ఓట్లేసి గెలిపించి అధికారాన్ని అప్పగించినా దానిని నిలుపుకోవడం చేతకాని ఏకైక పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎవరు వారు తోపులు. తమవల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఫీలింగ్ బలంగా నేతల్లో ఉంటుంది. అందుకే వారు ఏమాట్లాడుతున్నారో.. ఎవరికీ అర్థం కాదు. గతంలో మాదిరి కాదు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు చేరుతున్నాయి. భయం లేదు.. భక్తి లేదు.. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలే శత్రువులు అని చెప్పడానికి సందేహం లేదు. ఒక్కోసారి వారు చేసే వ్యాఖ్యలు పార్టీ పతనానికి కూడా దారి తీస్తాయి. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలువైరల్ గా మారాయి. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆలస్యంగా సభకు రావడంతో పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మీడియా మైకులు క్యాచ్ చేశాయి. అంతటి పరుష పదజాలాన్ని నిజంగా పొన్నం ప్రభాకర్ గతంలో ఎన్నడూ ఉపయోగించలేదు. స్టూడెంట్ యూనియన్ నుంచి వచ్చిన నేత కావడంతో ఆచి తూచి వ్యవహరించే నేతగా పార్టీలో గుర్తింపు పొందిన పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ గురించి చేసిన వ్యాఖ్యలు ఒక సామాజికవర్గం వారిని కించపర్చే విధంగా మారాయి. కానీ తాను అడ్లూరి లక్ష్మణ్ గురించి మాట్లాడలేదని పొన్నం ప్రభాకర్ ఇప్పటికీ సమర్థించుకుంటున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లది ఒకే జిల్లా. ఇద్దరూ కరీంనగర్ జిల్లాకు చెందిన నేతలు కావడంతో ఏదైనా పాత పగలు ఉన్నాయేమోనని కార్యకర్తలు కూడా భావిస్తున్నారు. కానీ అడ్లూరి లక్ష్మణ్ మాత్రం తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వాడిని కాబట్టి, మంత్రి పదవి వచ్చిందని పొన్నం ఇటువంటి వ్యాఖ్యలు చేశారంటున్నారు. ఆయన తనకు తాను తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాలంటున్నారు. మరొకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇద్దరి మంత్రుల మధ్య మొదలయిన రచ్చ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

# సోలోలో బతుకే సో బెటర్

## కమలం దారి అదేనా

హైదరాబాద్, అక్టోబరు 8, తెలంగాణ బీజేపీ ఒక విషయంలో మాత్రం స్పష్టంగా ఉంది. ఏ ఎన్నిక జరిగినా ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుంది. మిగిలిన పార్టీల నేతలను తమలో కలుపుకుని మరింత బలోపేతమై తెలంగాణ రాష్ట్రాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. సొంతంగా తెలంగాణలో ఎదగడమే దాని అసలు లక్ష్యంగా కనిపిస్తుంది. రాష్ట్ర నాయకులు మాత్రమే కాదు.. కేంద్ర నాయకత్వం కూడా ఈ విషయంలో ఒకే మాట.. ఒకే తీరు. తమకు ఎవరితోనూ పొత్తు అవసరం లేదన్న అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేస్తున్నారంటే బీజేపీ లో అంత కాన్ఫిడెన్స్ ఎందుకు పెరిగిందన్న దానిపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ఒంటరి పోరు చేయాలని నిర్ణయించింది. . 2014కు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేవి. అప్పుడు పార్టీ అధ్యక్ష పదవిలో ఎవరున్నప్పటికీ రెండు చోట్ల పెద్దగా పార్టీకి ఎదుగుదల కనిపించలేదు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రం ఆంధ్రప్రదేశ్ లో తన బలాన్ని ఏ మాత్రం పెంచుకోలేకపోయింది. అయితే అక్కడ కూటమిని కట్టింది. తెలుగుదేశం పార్టీ, జనసేనతో కలసి అధికారంలోకి రాగలిగింది. అవసరమైన స్థానాలను పొందగలిగింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఎన్నికలోనూ టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి. 2019 ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఓటమిని చవిచూశాయి. బీజేపీకి అయితే ఒక్క శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలసి సూపర్ విక్టరీని సాధించాయి. దసరా షాపింగ్ గ్రైడ్రెడీ అయిపోండి దొరా సొంతంగా గ్రాఫ్ పెంచుకునేలా... ఇక తెలంగాణలోకి వచ్చేసరికి బీజేపీ గ్రాఫ్ సొంతంగా పెంచుకుంటూ పోతుంది. 2014 ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ 2018 శాసనసభ ఎన్నికల్లో మాత్రం కేవలం ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ ఎనిమిది పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి మరింత గ్రాఫ్ ను మెరుగుపర్చుకుంది. అందుకే ఏపీలో కూటమి ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం తెలుగుదేశం పార్టీ, జనసేనలతో పొత్తు ఉండబోదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆ రెండు పార్టీలు సీమాంధ్రకు చెందిన పార్టీలుగా గుర్తింపు పొందడంతో దూరం పెట్టారన్నది వాస్తవం. వచ్చే నెలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలోనూ బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవన్నది పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో టీడీపీతో పాటు సినిమా వాళ్ల ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ రెండు పార్టీలతో పొత్తుకు కమలనాధులు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఒక్కసారి పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా ఆంధ్ర సెంటిమెంట్ ను ప్రత్యర్థులు పైకి ఎగదోసే అవకాశముందని భావించి పొత్తు లేదని ముందుగానే నేతలు కుండబద్దలు కొట్టేస్తు?న్నారు. కూటమి అంత వరకే ఉంటుందని, బార్డర్ దాటి ఇటు వైపు మాత్రం రాదని తెలంగాణ బీజేపీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఒంటరిపోరాటమేనని స్పష్టం చేస్తున్నారు.

# సమ్మక్క, సారలమ్మ వర్శిటీ పనులు ప్రారంభం

వరంగల్ అక్టోబరు 8, ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద ప్రతిష్టాత్మక సమ్మక్క సారలమ్మ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన ముఖ్య ఘట్టం జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. ఈ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడతాయని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రతిభను పెంచుకునేందుకు ఇదొక బలమైన వేదిక అవుతుందని ఆమె అన్నారు. రూ. 24 కోట్ల వ్యయంతో 8.4 కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి. నగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుమంత్రి సీతక్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తుందని.. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఆధునిక గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, తరగతి గదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ములుగు జిల్లాకు ఈ విశ్వవిద్యాలయం ప్రత్యేక గౌరవాన్ని, విద్యా రంగంలో కొత్త మైలురాయిని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. ఈ నూతన విశ్వవిద్యాలయంలో 80 శాతం ప్రవేశ అవకాశాలు స్థానిక విద్యార్థులకే దక్కుతాయని స్పష్టం చేశారు. ఇది ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నాగేష్.. ఈ ప్రాంత గిరిజనుల విద్యాభివృద్ధి, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశ్వవిద్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. ఇది ఆర్థిక అభివృద్ధిలోనూ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లలో 3 వేల నుంచి 5 వేల మంది విద్యార్థులు ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం 42 మంది విద్యార్థులు కేంద్రీయ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొంది విద్యనభ్యసిస్తున్నారని, వారికి నైపుణ్యాభివృద్ధి కోసం టాస్క్ సెంటర్ ద్వారా శిక్షణ కూడా అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ లో రైల్వే మెగా డిపో

వరంగల్ అక్టోబరు 8, తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి. అంబ్రెల్లా వర్క్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుందని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణించవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ



రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్ట్‌లు/ఎస్కలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు

# నల్గొండలో సై అంటున్న పార్టీలు

నల్గొండ, అక్టోబరు 8, ఎప్పుడు వస్తాయని వేచి చుసిన స్థానిక సంస్థల ఎన్నికలు రానే వచ్చాయి. రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేశారు. గ్రామాల్లో , పట్టణాల్లో ఎన్నికల సందడి మొదలైంది. గురువారం హైకోర్టు ఏం తీర్పు ఇవ్వబోతుందోందన్న ఆందోళన రాజకీయ నాయకుల్లో, ఆశావహుల్లో మొదలైంది. కొంతమందికి రిజర్వేషన్లు అనుకూలిస్తే మరి కొంతమందికి ఆశలుఅడియాశలయ్యాయి. దింతో రాజకీయ రణరంగం మొదలైంది. అధికార ప్రతిపక్ష పార్టీలకు దరఖాస్తుల విలువ మొదలైంది. ఒక ఎంపీటీసీ, జడ్పిటిసి పదవికి సుమారు పదిమంది ఆశావహులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలలో టికెట్ ఎవరికీ వస్తుందోఅని ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఎవరికివారు ప్రయత్నాలు, పైరవి లు మొదలుపెట్టారు. విడి,విడిగా గ్రామాలలో గుంపులు గుంపులుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కులాల వారిగా మతాల వారీగా పార్టీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం మొదలయ్యాయి. నేను పోటీలో ఉన్నానని సంకేతాలు ప్రజల్లోకి తీసుకు వెళు తున్నారు. ఆశాహహులుఖర్చు చేయడం మొదలుపెట్టారు. నేనున్నానంటే నేనున్నానంటూ పోటీ పడుతూ చాప కింద నీరులగా ఇంటింటికి ప్రచారం మొదలుపెట్టారు.. దరఖాస్తులతో అధికార ప్రతిపక్ష పార్టీలకు ఒక తలనొప్పి లాగా మారింది. ఒకరికి టికెట్ ఇస్తే మిగతావారని ఎలా బుజ్జగించాలో తెలియని పరిస్థితి. బుజ్జగింపులకు ఒప్పుకుం టారా లేక వ్యతిరేకంగా పనిచేస్తారా తెలియని ఆందోళన మొదలైంది. కొంతమంది టికెట్ దక్కపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని సంకేతాలు ఇస్తున్నారు. ఏది ఏమైనా ఈ స్థానిక సంస్థల్లో ఏం జరగబోతుందో అని వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. స్థానిక సంస్థల ఎన్ని కల కోసం సర్పంచి, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారుయ్యాయి. నకిరేకల్అసెంబ్లీనియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు 12, సర్పంచి, ఎంపీటీసీ స్థానాలు 201 ఉన్నాయి. వీటిలో మొత్తం మహిళలకు 78 స్థానాలను రిజర్వు చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల్లో ఐదు, సర్పంచి, ఎంపీటీసీ స్థానాల్లో 73 మహిళలకు దక్కాయి. మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలు..

నకిరేకల్ మండలం 9స్థానాల్లో 4స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 2, బీసీ- 4, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 11 స్థానాల్లో04స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 3, బీసీ- 5, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 13 స్థానాల్లో 6స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బిసి- 6, జనరల్- 4 స్థానాలు ఉన్నాయి.

నార్కట్‌పల్లి మండలం 15 స్థానాల్లో07స్థానాలనుమహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 03,బీసీ-06, జనరల్- 06 స్థానాలు ఉన్నాయి.

చిట్యాల మండలం 12 స్థానాలకు 5స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి- 3, బిసి- 6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి.

రామన్నపేట మండలం 15 స్థానాలకు 3 మహిళా స్థానాలను రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బీసీ-6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి

సర్పంచి స్థానాల రిజర్వేషన్లు.

నకిరేకల్ మండలం 17స్థానాల్లో 8స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 4, బీసీ- 3, జనరల్- 10 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 16 స్థానాల్లో 7స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 4, బీసీ- 7 ,జనరల్- 5, స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 22 స్థానాల్లో 10 స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ-05, బిసి-09, జనరల్ 8 స్థానాలు ఉన్నాయి.

నార్కట్ పల్లి మండలం 29 స్థానాల్లో14స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 7, బీసీ-12, జనరల్- 10స్థానాలు ఉన్నాయి.


చిట్యాల మండలం 18 స్థానాలకు 08స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి-03, బిసి- 08, జనరల్ -07 స్థానాలు ఉన్నాయి.

# నల్లగొండ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. గర్భిణికి కడుపుకోత

నీలగిరి, అక్టోబర్ 08 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం గర్భిణికి కడుపుకోతను మిగిల్చింది. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన కడమంచి మహేశ్ భార్య రేణుక నిండు గర్భిణి. వైద్య పరీక్షల నిమిత్తం ఈ రోజు ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి వచ్చింది. ఆమెను పరీక్షించిన వైద్యులు కడుపులో బేబీ బాగుంది, వారం తర్వాత మళ్లీ రమ్మని చెప్పి పంపారు. వాళ్లు బయటకి వచ్చి టిఫిన్ తినగానే గర్భిణికి నొప్పులు రావడంతో మళ్లీ ఆస్పత్రికి వచ్చారు. డాక్టర్లు పరీక్షించి రెండు రోజుల క్రితమే కడుపులోని బేబి చనిపోయిందని తెలిపారు. అలాగే పాపను బయటకు తీయకుంటే తల్లి ప్రాణానికి సైతం హాని అని ఆపరేషన్ చేసి మృత శిశువును బయటకు తీశారు. ఇదే విషయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ, డిప్యూటీ సూపరింటెండెంట్ నగేశ్‌కు నమస్తే తెలంగాణ కాల్ చేయగా వారు స్పందించలేదు.




# సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



కారేపల్లి, అక్టోబర్ 08 : ఖమ్మం జిల్లా సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల ఏర్పాట్లు లైసెన్సుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీఐ ఎం. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలో 1, 2, 3 షాపులు జనరల్, 4వ షాపు ఎస్టీ, కామేపల్లి మండలంలో 3 దుకాణాలు ఎస్టీ, ఏన్కూరు మండలంలో మూడు దుకాణాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించినట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18వ తేదీ లోపు రూ.3 లక్షలు డిడి లేదా చలానాలు తీసి జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 23న లక్కీ డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన కీలకం : బీబీనగర్ ఎయిమ్స్? డైరెక్టర్

బీబీనగర్, అక్టోబర్ 08 : మానసిక ఆరోగ్యంపై అవగాహన కీలకమని బీబీనగర్ ఎయిమ్స్? డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంటా సింగ్ అన్నారు. బుధవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్?లో అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా రోగులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్? డైరెక్టర్ మాట్లాడుతూ.. మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నయినా సాధించగలుగుతాడన్నారు. కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం



మరెంతో కీలకం అన్నారు. నేటి సమాజంలో చాలా మందికి మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండటం లేదని అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. నిద్రలేచిన మొదలు పడుకునే వరకు యంత్రంలా పని చేస్తున్నారని, దీంతో ఒత్తిడికి లోనై అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. మనిషి మానసిక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తే జీవితం అంత బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్?? నితిన్ అశోక్‌జాన్, మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, విద్యార్థు, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఏకపక్ష నిర్ణయాలేనా ఏమైంద సమన్వయ కమిటీ..

విజయవాడ, అక్టోబరు 8,ఆంధ్రప్రదేశ్ లో 2024 శాసనసభ ఎన్నికలకు మూడు పార్టీలు కలసి పోటీ చేశాయి. టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి గత ఎన్నికల్లో బరిలోకి దిగి 164 అసెంబ్లీ స్థానాలను దక్కించుకున్నాయి. కూటమి ఏర్పడిన తర్వాత మూడు పార్టీల అగ్ర నేతలు కలసి ఒక నిర్ణయానికి వచ్చారు. ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని అందులో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ చేశాయి. రాష్ట్ర స్థాయిలో ఒక సమన్వయ కమిటీని కూడా మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేశాయి. మూడు పార్టీల నుంచి ముఖ్యమైన ఇద్దరు నేతల చొప్పున రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఎన్నికలకు ముందు మాత్రమే ఈ సమన్వయ కమిటీ పనిచేసింది. ఎన్నికల ముందు వరకే.... ఎన్నికల సమయంలో పొత్తులు, వివాదాలు, సీట్లు రాకపోవడంతో అలకలు వంటి వాటిపై ఈ సమన్వయ కమిటీ దృష్టి పెట్టి జిల్లాల వారీగా పర్యటించి వాటిని సమర్ధవంతంగా విభేదాలను అణిచివేయగలిగింది. అందుకే టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతల నుంచి ద్వితీయ శ్రేణి నాయకుల వరకూ కలసి కట్టుగా పనిచేసి పార్టీల అభ్యర్థులు విజయం సాధించడానికి సమన్వయ కమిటీ దోహదపడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే ఇతర పార్టీల నుంచి ఎవరినైనా చేర్చుకోవాలనుకుంటే అందులో సమన్వయ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా అనుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మూడు పార్టీలు సమన్వయ కమిటీ విషయమే మర్చిపోయారు. దీనివల్ల మూడు పార్టీల్లో నియోజకవర్గ స్థాయిలో విభేదాలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ మాదిరిగానే జిల్లా స్థాయిలోనూ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్న కూటమి నిర్ణయం కార్య రూపం దాల్చలేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారయ్యారు. కేవలం ఇన్ ఛార్జుల మంత్రులు మాత్రమే నేతల మధ్య విభేదాలను పరిష్కరించాల్సి వస్తుంది. అయితే ఇది సరిపోదని, జిల్లా స్థాయిలో మూడు పార్టీలతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని కూడా యాక్టివ్ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు తమ గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకే పదవులు, కాంట్రాక్టులు దక్కేలా చూస్తుండటంతో మిగిలిన రెండు పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి కమిటీని యాక్టివ్ చేయడంతో పాటు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వినిపిస్తుంది. జనసేన పార్టీతో సమన్వయం కోసం తెలుగుదేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా నియమితులయ్యారు. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన, టీడీపీ మధ్య సమన్వయం కోసం ఈ కమిటీ పని చేస్తుందని నాడు తెలిపింది. జనసేన నుంచి కూడా నాదెండ్ల మనోహర్ తో పాటు మరికొందరి నేతలు నియమించారు. ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించినా ఎన్నికలు, పొత్తు, దాని తర్వాత మాత్రం అది కనుమరుగవ్వడంతోనే ఇప్పుడు పార్టీల్లో కిందస్థాయి నేతల మధ్య సఖ్యత లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# 10 నుంచి పోరుబాటకు జగన్



విజయవాడ, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నివాసంలో తాడేపల్లిలో మంగళవారం వైసీపీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, పార్లమెంటు పరిశీలకులు పాల్గొన్నారు. పార్టీని బలోపేతం చేయడం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ఆందోళనలు చేయడంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇందులో ముఖ్యంగా మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని జగన్ అభిప్రాయపడ్డారు. దీన్ని వ్యతిరేకిస్తూ అక్టోబర్ పదో తేదీ నుంచి అక్టోబర్ 22 వరకు వివిధ రూపాల్లో తమ నిరస తెలియజేయబోతున్నట్టు వెల్లడించారు. అక్టోబర్ 10 నుంచి 22 వరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని, మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతాయని వివరించనున్నారు. భవిష్యత్‌లో పేదవాడికి వైద్య సాయం అందకుండా పోతుందని కూడా తెలియజేయనున్నారు. 28వ తేదీన ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ర్యాలీలు తీస్తారు. నవంబర్ 12న జిల్లా కేంద్రంలో ధర్నాలు చేస్తారు. అనంతరం ప్రతి నియోజకవర్గంలో 50వే సంతకాలు సేకరిస్తారు. కోటి సంతకాలు, ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తారు. దీని కోసం నవంబర్ 26న పార్టీ నేతలు గవర్నర్‌ని కలుస్తారు.అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించబోతున్నట్టు జగన్ ప్రకటించారు. మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాల సేకరించాలని టార్గెట్ పెట్టారు. నియోజకవర్గ సమన్వయ కర్తలు రోజుకు రెండు గ్రామాలు సందర్శించాలని సూచించారు. రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబరు 28న నియోజకవర్గ స్థాయిలో అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని చెప్పారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో జరిగే ర్యాలీలో తాను కూడా పాల్గొంటానని పేర్కొన్నారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాల దస్త్రాలను నవంబర్ 24న జిల్లాల నుంచి విజయవాడకు చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించాలని నేతలకు సూచించారు. తర్వాత వాటిని గవర్నర్‌కు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం కళ్లార్పకుండా అబద్దాలు చెబుతోందని అన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, అరాచకం, అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. పాలనను పట్టించుకోని చంద్రబాబు కేవలం సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారని ధ్వజమెత్తారు. దోచుకో పంచుకో తినుకో విధానంలో చంద్రబాబు, ఆయన కుమారుడు, వారి బినామీల జేబులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా లిక్కర్ పాలసీ ఏర్పాటు చేస్తే నేడు పరిస్థితులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారని జగన్ తెలియజేశారు. కల్తీ లిక్కర్ మాఫియా నడుస్తోందని వీళ్లకు అధికారులు సహాయం చేస్తున్నారని, పెదబాబు, చినబాబుకు ముడుపులు ఇచ్చి నాయకులు ఇల్లీగల్ నెట్‌వర్క్ నడిపిస్తున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పద్ధతి ప్రకారం కల్తీ మద్యాన్ని ఓ కుటీర పరిశ్రమలా నడిపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం బడుల్లో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని తమ హయంలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టామని గుర్తు చేశారు జగన్. రైతులకు ఎరువులు, పురుగుల మందులు అందడం లేదన్నారు.

# వైసీపీ గూటికి ఆమంచి

ఒంగోలు, అక్టోబరు 8, పోయిన చోటే వెతుక్కోవాలని చూస్తున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో బలపడాలని భావిస్తున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని చూస్తున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే ఈ నెల 9న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై సమరం మొదలు పెట్టనున్నారు. దానిని చివరి వరకు కొనసాగించాలని చూస్తున్నారు. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫార్ములాను అనుసరించనున్నారు. రాజకీయంగా అవకాశాలు లేని బలమైన నేతలను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఒక బలమైన నేతను పార్టీలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ విషయంలో వై వి సుబ్బారెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అక్కడ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ద్వారా జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేసేందుకు ఆమంచి కృష్ణమోహన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి ప్రకాశం జిల్లా ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది. ఆ పార్టీకి బలమైన నేతగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఉండేవారు. ఈయన వై వి సుబ్బారెడ్డి కి స్వయానా బావ. వైయస్ జగన్మోహన్ రెడ్డికి సుబ్బారెడ్డి బాబాయ్ అవుతారు. ఈ లెక్కన శ్రీనివాస్ రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు. అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి బాలినేని కి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. 2004లో తొలిసారిగా టిక్కెట్ ఇవ్వగా ఆయన గెలిచారు. దీంతో తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2009లో గెలిచిన బాలినేని ని మరోసారి మంత్రి పదవి ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ వెంట అడుగులు వేశారు బాలినేని. 2014లో బాలినేని ఓడిపోగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు బాలినేని. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ని మంత్రిని చేశారు జగన్. కానీ విస్తరణలో తొలగించేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అది మొదలు అనేక రూపాల్లో జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు కు గురి చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జనసేనలో చేరిపోయారు బాలినేని.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్తూ వెళ్తూ బాలినేని జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అనేక రూపాల్లో ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇవి జగన్మోహన్ రెడ్డిని ఎంతో బాధించాయి. అలాగని ప్రకాశం జిల్లాలో బలమైన నేతలు లేరు. కరణం బలరాం ఉన్న ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికేతరుడు. ఇటువంటి పరిస్థితుల్లో బలమైన నేత ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అవసరం. బాబాయ్ వై.వి సుబ్బారెడ్డి ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడు అవసరం. అందుకే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ వైపు జగన్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆయనతో రాయబారాలు పూర్తయ్యాయని? త్వరలో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీలో చేరుతారని ప్రకాశం జిల్లాలో ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఆమంచి కృష్ణమోహన్. 2000లో వేటపాలెం కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2009లో దివంగత రోశయ్య ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి చీరాల నుంచి గెలిచారు. 2014లో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించలేదు. ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచారు. రికార్డ్ సృష్టించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ ఆ ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆ ఇద్దరు నేతల మధ్య జరిగిన ఆధిపత్యంలో కరణం బలరాం వైపు జగన్ నిలిచారు. దీంతో ఆమంచి కృష్ణమోహన్ మనస్థాపానికి గురై 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి వైసీపీని దెబ్బతీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమంచి కృష్ణమోహన్ జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది. కానీ ఆయనను వైసీపీలోకి తీసుకొచ్చేందుకు వైవి సుబ్బారెడ్డి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# మళ్లీ రెచ్చిపోయిన సుగాలీ

కర్నూలు, అక్టోబరు 8, మరోసారి సుగాలి ప్రీతి కేసు తెరపైకి వచ్చింది. ఆమె తల్లి పార్వతి దేవి ఈరోజు మీడియా ముందుకు వచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ జి సినిమాలో డైలాగ్ చెబుతూ పవన్ కళ్యాణ్ పై ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. తమ కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని.. తన కుమార్తెకు న్యాయం చేయలేకపోయారని విమర్శలు చేశారు. గతంలో సైతం ఇదే తరహా ఆరోపణలు చేసిన సుగాలి పార్వతీదేవి.. జనసేన కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. అయితే తన పోరాట ఫలితం వల్లే నాడు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సుగాలి ప్రీతి కుటుంబానికి భూమితో పాటు ఇళ్ల స్థలం, బాధితురాలు తండ్రికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు పవన్ కళ్యాణ్. కాచిన చెట్టుకి రాళ్ల దెబ్బలు అన్నట్టు.. ఆ కుటుంబం కి అండగా నిలిచినందుకు తనపై విమర్శలు చేయడం బాధాకరమని చెప్పుకొచ్చారు. అయినా సరే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మరోసారి విమర్శలకు దిగడం హాట్ టాపిక్ అవుతోంది.కర్నూలు జిల్లాలో 2017లో సుగాలి ప్రీతి అనే విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందింది. స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ హైస్కూల్లో పదోతరగతి చదువుతున్న ఆమె అదే ఏడాది ఆగస్టు 18న ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. సుగాలి ప్రీతిని అత్యాచారం చేసి.. హత్య చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ యాజమాన్యంతో పాటు యజమాని కుమారులపై ఆరోపణలు వచ్చాయి. అయితే విచారణలో భాగంగా కేసు అనేక మలుపులు తిరిగింది. యజమాని తో పాటు ఆయన కుమారులు కేసులో అరెస్టయ్యారు. కొద్ది రోజులకే బెయిల్ పై బయటకు వచ్చారు.అయితే ఈ కేసు విషయంలో పవన్ కళ్యాణ్ 2020లో స్పందించారు. కర్నూలులో ర్యాలీ చేశారు. కూటమి అధికారంలోకి వస్తే మొదటి కేసుగా పరిగణలోకి తీసుకొని విచారణ చేపడతామని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అటు తరువాత వైసిపి ప్రభుత్వం స్పందించింది. సిబిఐ తో విచారణ చేపడతామని చెప్పుకొచ్చింది. కానీ రకరకాల కారణాలు చెబుతూ విచారణ ప్రారంభం కాలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సీబీఐ కేసు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. అది మొదలు సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మరోసారి సుగాలి ప్రీతి తల్లి పార్వతి దేవి మీడియా ముందుకు వచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ గొప్పలు చెబుతున్నారని.. కానీ తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. అసలు పవన్ కళ్యాణ్ ఒక్కసారైనా అసెంబ్లీలో ఈ విషయం మాట్లాడారా అని నిలదీశారు. అసలు పవన్ కళ్యాణ్ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నమ్మకద్రోహం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వీల్ చైర్ యాత్ర చేస్తానంటూ ప్రకటించారు.

# టీడీపీ నేతల మధ్య సమన్వయం కరువు

గుంటూరు, అక్టోబరు 8, తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదా? పార్టీ కార్యాలయం వల్లనే పార్టీ ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుందా? నేతల మధ్య సమన్వయం లేకపోవడానికి కూడా పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం అనుసరిస్తున్న మెతక వైఖరి అని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత 1995 నుంచి ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏం మాట్లాడాలన్నా అది ముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉండేది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో ఉన్న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మీడియా సమావేశం పెట్టాలన్నా, లేకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలను అయినా ప్రస్తావించాలన్నా ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాల్సి వచ్చేది. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే లైబ్రరీలో అన్ని అంశాలకు సంబంధించిన విషయాలు.. అసెంబ్లీ చట్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమయ్యేది. నాడు దేవేందర్ గౌడ్ నుంచి కింది స్థాయి నేత వరకూ లైబ్రరీకి వెళ్లే అలవాటు ఉండేది. వారు అసెంబ్లీ సమావేశాల్లోనో, మీడియా సమావేశాల్లోనూ మాట్లాడాలంటే లైబ్రరీకి వెళ్లి తాము మాట్లాడబోయే అంశానికి సంబంధించిన వాటిపై అధ్యయనం చేసేవారు. గతంలో ఉన్న విషయాలను కూడా వారు ఆకళింపు చేసుకునే వారు. అధికారంలో ఉన్నప్పుడైనా, లేకపోయినా సరే ఖచ్చితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చి అందుకు సంబంధించిన అంశాలను పరిశీలించేవారు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆ సంప్రదాయానికి నేతలు నీళ్లొదిలేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వారికి కేటాయించే సమయంలో మాత్రమే ఎమ్మెల్యేలు వస్తున్నారు. సబ్జెక్ట్ పై అవగాహన కోసం కానీ, తాము మాట్లాడలనుకున్న విషయాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియపర్చేందుకు ఇష్టపడటం లేదు. పార్టీ కేంద్ర కార్యాలయం కూడా దీనిని పట్టించుకోవడం లేదు. సీనియర్ నేతలకు మాత్రమే ఈ విషయం తెలుసు. ఇప్పుడంతా కొత్త తరం నాయకులు కావడంతో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీంతోనే సమస్యలు వస్తున్నాయన్న అభిప్రాయం టీడీపీ సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ పాలనలో బిజీగా ఉండటంతో పార్టీ కేంద్ర కార్యాలయం చూసుకోవాల్సి ఉన్నా వాటిని పట్టించుకోకపోవడంతో ఈ రకమైన సమస్యలు అసెంబ్లీలో గాని, బయట గాని తలెత్తుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇందుకు సంబధించి బలోపేతం చేస్తే బాగుంటుందన్న సూచనలు వస్తున్నాయి.

# మరో కొత్త ఆర్వోబీ

విజయవాడ, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయవాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ- మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ వాంబే కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఈ కాలనీలో నివసించే పేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ - వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నాయి.అజిత్ సింగ్ నగర్, వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే వాంబేకాలనీ- దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌ను దాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ- విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈ సమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ కూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ-మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారు. ఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# బుట్టాయగూడెం మండలంలో టిప్పర్లు తో అక్రమ మట్టి తోలకాలు

ఏలూరు,బుట్టాయగూడెం మండలంలో మట్టి తోలకాలు యాథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. నూతి రామన్నపాలెం గ్రామ సమీపంలో నుంచి బేస్మెంట్లో లేఅవుట్ లోకి అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయి. పర్మిషన్ ఉన్నాయంటూ అందరిని మభ్యపెడుతున్నరు. అధికారులు. నాయకులు. మాకు అండదండలు ఉన్నాయని అంటున్న మట్టి మాఫియా అంటోంది. ఇన్ని రోజులు భారీ తోలకలు తోలుతున్న రెవెన్యూ శాఖలో ఉన్న ఆ విఆర్ఓ ఎందుకని చర్యలు తీసుకుంటలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఆ వీఆర్వో ఎందుకని సమాచారం ఇవ్వటలేదు.? ??ఇకనైనా అధికారులు స్పందించి ఆ అక్రమ మట్టి మాఫియా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని. స్థానికులు కోరుకుంటున్నారు.

## ఈ మొక్క ఆకులను తింటే చాలు రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి..! టైప్ 2 డయాబెటిస్ మాయం..!!




ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతాయని చెప్పబడుతుంది. ఈ మొక్క "ఇన్సులిన్ ప్లాంట్" అనే పేరు పొందడానికి కారణం, దాని ఆకులను తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయని ఆయుర్వేదం, పలు సంప్రదాయ వైద్య పద్ధతులు సూచిస్తున్నాయి. ఈ మొక్కలో యాంటీడయాబెటిక్ లక్షణాలు ఉంటాయని, అది రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని కొంత పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు తినడం వల్ల వచ్చే ప్రయోజనాలు: 1. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు ప్రీడయాబెటిస్, టైప్-2 మధుమేహం ఉన్న వ్యక్తులకు సహాయపడుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆకుల్లో నేచురల్ యాంటీ హైపర్ గ్లైసెమిక్ గుణాలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. "ఏఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. ఇన్సులిన్ యొక్క పనితీరు మెరుగుపరచడం: ఈ మొక్క ఆకులు పాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతాయని మరియు ఇది గ్లూకోజ్‌ను సక్రమంగా వాడుకోగలగడానికి సహకరిస్తుందని భావిస్తున్నారు. ఈ విధంగా, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. 3. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సహజ పరిష్కారం: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులను రోజువారీ ఆహారంలో చేర్చుడం ద్వారా మధుమేహం చికిత్సకు సహజ మార్గం అవుతుందని భావిస్తున్నారు. ఉదయాన్నే నేరుగా మొక్క ఆకును తింటే ఫలితాలు మంచి ఉంటాయని నమ్ముతారు. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో ఆయుర్వేద, నాటువైద్యంలో ప్రాచుర్యం: ఆయుర్వేదం మరియు ఇతర సంప్రదాయ వైద్య విధానాలలో ఇన్సులిన్ ప్లాంట్‌ను వైద్యపరమైన లక్షణాల కోసం ఉపయోగిస్తారు. ఇది మధుమేహం చికిత్సలో ఒక సహజ మార్గంగా నిలుస్తుంది. ఎలా ఉపయోగించాలి: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులను ప్రతి రోజు ఒకటి లేదా రెండు తిన్నా సరిపోతుంది. కొంతమంది ఈ ఆకులను ఉడికించి లేదా ఇతర ఆహారాలుగా ఉపయోగిస్తారు. ఇన్సులిన్ ప్లాంట్ ఉపయోగానికి ముందు, వైద్యుల సలహా తీసుకోవడం అత్యవసరం. దీని వాడకం కొందరికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలిగించవచ్చు, కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవడం మంచిది. ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహజ మార్గంగా ఉపయోగపడతాయి. కానీ, దీన్ని ఉపయోగించే ముందు వైద్య పరీక్షలు మరియు సలహా తప్పనిసరి.

## ఆరోగ్యానికి తాటి కల్లు మంచిదా.. ఈత కల్లు మంచిదా?

ఈత కల్లు మరియు తాటి కల్లు రెండు ప్రాచీనకాలం నుండి భారతదేశంలో ప్రత్యేకంగా వినియోగంలో ఉన్న పానీయాలు. వీటిని ప్రధానంగా దక్షిణ భారతదేశంలో తాగుతారు. ప్రతి కల్లు తనకంటూ ప్రత్యేక రుచి, ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటుంది. ఈ రెండు కల్లుల మధ్య ఏది మంచిదో అనేది వివిధ సందర్భాలలో మారవచ్చు, ఎందుకంటే అవి అనేక అంశాలపై ఆధారపడతాయి – ఆరోగ్య ప్రయోజనాలు, రుచి, మరియు ఉపయోగం. ఈత కల్లు ఈత కల్లు ఈత చెట్టు నుండి తీసుకోబడుతుంది. ఇది పసుపు లేదా తెల్లని రసంగా ఉండి, సహజంగా తీపిగా ఉంటుంది. దీనిని సేకరించాక, అది కాసేపటికి ఫెర్మెంట్ అవుతుంది, దీని వలన ఇది కొద్దిగా ఆల్కహాలిక్ పానీయంగా మారుతుంది. "ఏఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" ఈత కల్లు ఆరోగ్య ప్రయోజనాలు పోషకాలు: ఈత కల్లులో కాల్షియం, ఐరన్, మరియు పలు ఇతర ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది దేహానికి అవసరమైన ఖనిజాల్ని అందించడంలో సహాయపడుతుంది. శరీర శక్తి: ఈత కల్లు శరీరానికి తేలికపాటి శక్తిని అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది వేసవిలో తాగితే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థకు మేలు: ఈత కల్లులో సహజమైన ఎంజైములు, ప్రొబయోటిక్స్ ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థకు సహాయపడతాయి. క్రమం తప్పకుండా తగిన మోతాదులో తీసుకుంటే, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తీపి రుచి: ఫెర్మెంటేషన్ కాకముందు తీపి కలిగిన ఈత కల్లు, చక్కని రుచితో, సహజమైన పానీయంగా వినియోగంలో ఉంటుంది. హానికర అంశాలు ఫెర్మెంటేషన్ వల్ల ఆల్కహాల్: ఈత కల్లు ఎక్కువ కాలం నిల్వ చేస్తే, అది ఎక్కువగా ఫెర్మెంట్ అవుతుంది, దీని వల్ల ఆల్కహాల్ శాతం పెరుగుతుంది. దీని వల్ల అది మద్యం తరహాలో పనిచేస్తుంది. చిన్నపిల్లలకు అనుకూలం కాదు: ఆల్కహాలిక్ లక్షణాల కారణంగా, ఇది చిన్న పిల్లలకు సరైనది కాదు. వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో । ాానివతినిటతిజీ ఎవశ్రీబీణబీ తాటి కల్లు తాటి కల్లు తాటి చెట్టు నుండి సేకరించబడుతుంది. ఇది సరిగ్గా సేకరించినప్పుడు సహజంగా తీపిగా ఉండి, ఆరోగ్యకరమైన పానీయంగా ప్రసిద్ధి చెందింది. తాటి కల్లు, ఈత కల్లుతో పోలిస్తే రుచిలో కొంచెం భిన్నంగా ఉంటుంది. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" తాటి కల్లు ఆరోగ్య ప్రయోజనాలు పోషకాలు: తాటి కల్లు పోషక విలువలతో ప్రసిద్ధి చెందింది. ఇందులో విటమిన్ ః, విటమిన్ అ, ఐరన్, మరియు ప్రోటీన్లు ఉంటాయి. ఇది శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి చలువ: వేసవిలో తాటి కల్లు ఒక చల్లదనం ఇచ్చే పానీయంగా వినియోగించబడుతుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది. హైడ్రేషన్: తాటి కల్లు శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ, దాహం తీర్చడంలో సహాయపడుతుంది. హెల్త్ టానిక్: తాటి కల్లును కొంతమంది ఆరోగ్య టానిక్‌లా వాడుతారు, ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి శక్తిని ఇస్తుంది. హానికర అంశాలు ఫెర్మెంటేషన్ వల్ల మార్పులు: తాటి కల్లును కూడా సరిగ్గా నిల్వ చేయకపోతే అది ఆల్కహాలిక్ పానీయంగా మారుతుంది. దీని వల్ల ఎక్కువగా తీసుకుంటే ఆపార్థం కలిగే ప్రమాదం ఉంది. పవిత్రత: తాటి కల్లు చాలా సులభంగా ఫెర్మెంట్ అవుతుందనేందున, ఫ్రెష్‌గా తాగకపోతే, దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" ఈత కల్లు ఎబ తాటి కల్లు రుచి: ఈత కల్లు కొంచెం తీపిగా, మృదువుగా ఉంటుంది. తాటి కల్లు రుచి కొంచెం భిన్నంగా, తీపి కంటే ఎక్కువగా ప్రాకృతికమైన రుచితో ఉంటుంది. ఆరోగ్య ప్రయోజనాలు: తాటి కల్లు ఆరోగ్యపరంగా మరింత బలవంతమైనది, విటమిన్‌లు మరియు ప్రోటీన్‌లతో నిండుగా ఉంటుంది. ఈత కల్లు ఖనిజాలు మరియు శక్తి కోసం మరింత ప్రసిద్ధి. ఫెర్మెంటేషన్ లక్షణం: రెండు కల్లు కూడా నిల్వ చేసినప్పుడు ఆల్కహాలిక్‌గా మారుతాయి. తాటి కల్లు మరింత వేగంగా ఫెర్మెంట్ అవుతుంది. ఈత కల్లు మరియు తాటి కల్లు రెండింటిలోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, కానీ దానిని తగిన మోతాదులో మరియు సరైన సమయంలో తాగడం ముఖ్యం. తాటి కల్లు విటమిన్‌లు మరియు ప్రోటీన్‌లు అధికంగా ఉండడం వల్ల ఆరోగ్యపరంగా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది .



## శిలాజిత్‌తో మీ స్టామినా రెట్టింపు.. మగవారు తీసుకుంటే ?



శిలాజిత్‌అనేది పురుషుల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైన సహజ ఔషధం. హిమాలయాల్లోని రాళ్లలో నుండి నిష్క్రమించే ఈ సహజ పదార్థం శతాబ్దాలుగా ఆయుర్వేదంలో పురుషుల ఆరోగ్యం, శృంగార శక్తి, మరియు జీవకోశ శక్తిని పెంచడంలో ఉపయోగిస్తారు. శిలాజిత్ లో ముఖ్యంగా ఫుల్విక్ ఆమ్లం, ఖనిజాలు, మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి శరీర ఆరోగ్యం మరియు శృంగార శక్తిని మెరుగుపరుస్తాయి. 1. శృంగార శక్తి పెంపు శిలాజిత్ పురుషులలో శృంగార శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది సహజ వియాగ్రా గా పనిచేస్తుంది. శిలాజిత్ లో ఉన్న ఖనిజాలు మరియు ఇతర రసాయనాలు శరీరంలోని రక్త ప్రసరణను మెరుగుపరచి, అంగస్తంభన సమస్యలను తగ్గిస్తాయి. శిలాజిత్ వాడడం వల్ల నాడీ వ్యవస్థ బలపడుతుంది, తద్వారా శృంగార శక్తి సదృఢంగా ఉంటుంది. "ఏఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. వీర్యకణాల సంఖ్య, నాణ్యత పెంపు శిలాజిత్ వీర్యకణాల ఉత్పత్తిని, వీర్యం నాణ్యతను పెంచడంలో సహాయపడుతుంది. 2020 లో చేసిన పరిశోధనల్లో, శిలాజిత్ వాడిన పురుషులలో వీర్యకణాల సంఖ్య, శృంగార స్రావం నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని వెల్లడించారు. ఇది వీర్యకణాల చలనం కూడా పెంచుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, తద్వారా పురుషుల ఫెర్టిలిటీ మెరుగుపడుతుంది. 3. టెస్టోస్టిరోన్ స్థాయిలు పెంపు టెస్టోస్టిరోన్ అనేది పురుషుల్లో ముఖ్యమైన హార్మోన్, ఇది శృంగార శక్తి, శరీర కండరాలు, సమగ్ర శక్తి స్థాయిలకు కీలకంగా ఉంటుంది. శిలాజిత్ ను రోజువారీగా వాడడం వల్ల శరీరంలోని టెస్టోస్టిరోన్ స్థాయిలు పెరుగుతాయని పరిశోధనలు చూపుతున్నాయి. ఈ హార్మోన్ స్థాయిలు పెరగడం ద్వారా పురుషుల శృంగార శక్తి, ఫెర్టిలిటీ, మరియు దైహిక శక్తి బాగా మెరుగుపడతాయి. 4. మానసిక శక్తి మరియు ఒత్తిడి తగ్గింపు శిలాజిత్ ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. శిలాజిత్ లో యాంటీ ఆక్సిడెంట్లు , యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు నరాల పనితీరును మెరుగుపరచి, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. ఇది మెదడు నాడీ వ్యవస్థను ప్రేరేపించి మెరుగైన ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తిని అందిస్తుంది. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" 5. శారీరక శక్తి , స్టామినా పెంపు శిలాజిత్ ను తీసుకోవడం వలన శారీరక శక్తి, స్టామినా గణనీయంగా పెరుగుతాయి. దీనిలోని ఫుల్విక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు శరీర కండరాలకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. దీని వాడకంతో మగవారు ఎక్కువ శారీరక శ్రమలు సులభంగా తట్టుకునే శక్తిని పొందుతారు. క్రీడాకారులు, బాడీబిల్డర్లు శిలాజిత్ ను తమ శక్తిని పెంచుకునేందుకు ఉపయోగిస్తారు. 6. వృద్ధాప్య లక్షణాలను తగ్గించడం శిలాజిత్ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను పెంచి వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. ఇది శరీర కణాల నష్టాన్ని అరికట్టి, శరీర కణాల పునరుత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫ్రీ రాడికల్స్ దాడిని తగ్గించడం వల్ల శిలాజిత్ వృద్ధాప్య సమస్యలను (జీణతినిణ తిబబబీవబ) తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా శరీరం మరియు చర్మం కాంతివంతంగా ఉంటాయి. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" 7. కండరాల పెంపు శిలాజిత్ లో ఉన్న ఖనిజాలు ఎముకల ఆరోగ్యాన్ని మరియు కండరాల బలాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది ఎముకలు, కండరాల విషయంలో వచ్చే వృద్ధాప్య సమస్యలను నివారిస్తుంది. బాడీబిల్డింగ్ లేదా శారీరక శ్రమలు చేసే పురుషులకు శిలాజిత్ బలమైన శరీర నిర్మాణాన్ని ఇవ్వడంలో సహాయపడుతుంది. 8. ఇమ్యూనిటీ పెంపు శిలాజిత్ శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, తద్వారా వ్యాధులను తట్టుకునే శక్తి పెరుగుతుంది. శిలాజిత్ లోని ఫుల్విక్ ఆమ్లం శరీరంలో హానికరమైన బ్యాక్టీరియాలను, వైరసులను దూరంగా ఉంచుతుంది, తద్వారా మగవారు ఇన్ఫెక్షన్లకు, వ్యాధులకు దూరంగా ఉంటారు. శిలాజిత్ అనేది పురుషుల ఆరోగ్యానికి శక్తివంతమైన సహజ ఔషధం. ఇది శృంగార శక్తి, స్టామినా, ఫెర్టిలిటీ, మరియు టెస్టోస్టిరోన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శిలాజిత్ వృద్ధాప్యాన్ని ఆలస్యం చేసి, మానసిక, శారీరక శక్తిని పెంచుతుంది.

## నల్లేరు కన్పిస్తే ఇంట్లో తెచ్చి పెట్టుకోండి.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మహా అద్భుతం.!

నల్లేరు తెలుగు ప్రాంతంలో సాధారణంగా కనిపించే ఓ ఔషధ మొక్క. దీనిని హిండి, ఆయుర్వేదంలో "ముళ్లకొంద" లేదా "నాగర్మోత" అని కూడా



పిలుస్తారు. నల్లేరు యొక్క మూలాలను ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, ఉనాని వంటి వైద్య విధానాలలో శతాబ్దాల నుంచి ఉపయోగిస్తున్నారు. దీనిలోని ఔషధ గుణాలు అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తాయి. నల్లేరు మొక్క దాని రుచి, ద్రవ్యగుణాలు, ఔషధ ప్రయోజనాలు కారణంగా ఆరోగ్య పరిరక్షణలో ప్రముఖ స్థానంలో ఉంది. 1. జీర్ణ సమస్యలకు పరిష్కారం నల్లేరు జీర్ణ వ్యవస్థకు చాలా ప్రయోజనం చేస్తుంది. అజీర్ణం, వాంతులు, గ్యాస్, గణపటిప్పి వంటి సమస్యలకు ఈ మొక్క ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చు. నల్లేరు తిన్న తర్వాత శరీరంలో డీటాక్స్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పూర్వకాలంలో జీర్ణవ్యాధులు తక్కువ చేయడానికి దీని రసాన్ని తీసుకునేవారు. "ఏఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. కఫ దోషాల నియంత్రణ ఆయుర్వేదంలో, నల్లేరు వాత, పిత్త, కఫ దోషాలను నియంత్రణలో ఉంచే శక్తి కలిగి ఉందని చెబుతారు. ఇది శరీరంలోని వాతాన్ని తగ్గించి, కఫాన్ని సరిచేస్తుంది. పిత్తానికి సంబంధించిన సమస్యలు ఉన్నప్పుడు కూడా ఈ ఔషధం ఉపయోగపడుతుంది. దీని పౌడర్ లేదా రసాన్ని నీటిలో కలిపి తీసుకుంటే, ఈ మూడు దోషాలను సమతుల్యం చేయడంలో ఉపకారం చేస్తుంది. 3. జ్వరాలను తగ్గించడంలో సహాయం నల్లేరు జ్వరాలు తగ్గించడంలో సహాయపడే ఒక సహజ యాంటీ పైరేటిక్ గా పనిచేస్తుంది. దానిలోని చల్లని లక్షణాలు శరీర వేడిని తగ్గిస్తాయి. చిన్నపాటి ఫీవర్లు లేదా వాతావరణ మార్పుల వల్ల వచ్చిన జ్వరాలకు దీని డెకాక్షన్ (కషాయం) చేయడం ద్వారా తగ్గుముఖం పడుతుంది. నల్లేరు రసం లేదా కషాయాన్ని తాగడం వల్ల తక్కువ టైఫాయిడ్ వంటి లక్షణాలపై కూడా మెరుగైన ప్రభావం ఉంటుందని చెబుతారు. .. వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో ।నిర్జలీకరణ నివారణ నల్లేరు శరీరంలోని ద్రవాల సమతుల్యతను పెంచడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో లేదా అధిక వ్యాయామం తర్వాత ద్రవాలను కోల్పోతున్నప్పుడు దీని కషాయం తాగడం ద్వారా శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దాంతోపాటు శరీరంలోని విషపదార్థాలను బయటికి పంపేందుకు సహాయపడుతుంది. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" 5. మానసిక ప్రశాంతత నల్లేరు తాగడం ద్వారా మానసిక శాంతి పొందవచ్చు. దీని తీయని సువాసన మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. కొన్ని చిట్కాల్లో నల్లేరు చూర్ణాన్ని తలపై రాస్తే తలనొప్పి, ఒత్తిడి తగ్గుతుందని చెబుతారు. నల్లేరు చూర్ణం లేదా నూనెను మసాజ్ నూనెగా ఉపయోగించడం వల్ల నిద్రలో మెరుగుదల కనిపిస్తుంది. 6. మహిళల ఆరోగ్యానికి మేలు నల్లేరు మహిళల ఆరోగ్య సమస్యలకు కూడా ఒక శక్తివంతమైన ఔషధంగా నిలుస్తుంది. అది నెలసరి సమస్యలు, నొప్పులు, అసమతుల్యాలు వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ప్రసవానికి ముందు, తర్వాత ఆరోగ్య సంరక్షణకు కూడా ఇది సహాయపడుతుందని ఆయుర్వేదంలో ప్రస్తావన ఉంది. 7. రక్తపోటు స్థాయిలు నియంత్రణ నల్లేరు రక్తపోటును తగ్గించే గుణాలు కలిగి ఉంది. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవారికి దీని కషాయాన్ని తాగడం ద్వారా రక్తపోటు స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఈ మొక్కలో సహజ సార్లు శరీరంలోని రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" 8. చర్మ సమస్యలకు పరిష్కారం నల్లేరు చర్మ సమస్యల చికిత్సలో కూడా ఉపయోగపడుతుంది. ముఖంపై మొటిమలు, దద్దుర్లు, చర్మం ఎండిపోయినప్పుడు దీని రసం ఉపయోగించడం వల్ల మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. ఇది చర్మంపై టానిక్ లా పనిచేస్తుంది. నల్లేరు పేస్టును ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. 9. యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు నల్లేరు యాంటీ ఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి రక్షిస్తాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించడంలో కూడా సహాయపడతాయి, తద్వారా వృద్ధాప్య సమస్యలను తగ్గించవచ్చు. 10. వెన్ను నొప్పి ,కీళ్ల నొప్పి నల్లేరు వెన్నునొప్పి, కీళ్లనొప్పి వంటి సమస్యల నివారణలో సహాయపడుతుంది. దీని ఔషధ లక్షణాలు మలుపులు, ఎముకల నొప్పులను తగ్గించడంలో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. నల్లేరు అనేది మన శరీరానికి ఆరోగ్యకరమైన మరియు సమగ్రంగా ఉపయోగపడే ఓ ఔషధ మొక్క. దీని సహజ ఔషధ గుణాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తాయి.

## పాలకూర మంచిదే కానీ ఈ ఆరోగ్య సమస్యలుంటే మాత్రం డేంజర్!

సహజంగా ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఆకుకూరలలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తాయని చెబుతారు. పాలకూర, తోటకూర, బచ్చలకూర, చుక్కకూర, గోంగూర ఇలా ప్రతి ఆకుకూరలలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతారు. అయితే కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు పాలకూరను ఎక్కువగా తినకూడదు. మరి పాలకూరను ఎక్కువగా తినకూడని అనారోగ్య సమస్యలు ఏమిటి ప్రస్తుతం తెలుసుకుందాం. పాలకూరలో ఫుల్ పోషకాలు పాలకూరలో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ప్రయోజనాలను చేకూరుస్తాయి. అయితే పాలకూర ఎక్కువగా తింటే మూత్రపిండాలలో రాళ్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు జీర్ణ వ్యవస్థ సమస్యలు, ఫుడ్ ఎలర్జీలు కూడా ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ఉన్నవారు పాలకూర తినొద్దు పాలకూరను యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు ఎక్కువగా తినకూడదు. పాలకూరలో ప్యూరిన్ అనే మూలకం శరీరంలోని యూరిక్ యాసిడ్ లెవెల్స్ ను బాగా పెంచుతుంది. దీని కారణంగా కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు, యూరిక్ యాసిడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు పాలకూరను మితంగా తినాలి. ఒక మాటలో చెప్పాలంటే వీరు పాలకూరని తినకుండా ఉండటమే మంచిది. కిడ్నీలలో స్టోన్స్ ఉంటే పాలకూర తినొద్దు కొంతమంది రక్తం పలుచబడడానికి మందులు వేసుకుంటూ ఉంటారు. అలాంటి వారు కూడా పాలకూరను ఎక్కువగా తినకూడదు. పాలకూరలో విటమిన్ కే పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తం పలుచబడే మందులతో ప్రతిస్పందిస్తుంది. కాబట్టి ఇటువంటివారు పాలకూరను తినకూడదు.




# సినిమా



## నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

### టీజర్ విడుదల చేసిన మేకర్స్




నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ్గ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

## మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

### నటుడు నాగచైతన్య వెల్లడి




'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ



నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

## చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

### మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు



మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.





## క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

### జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున



క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం



కాకినాడ అక్టోబర్ 08: ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం అధికారులను కోరింది. మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ లోని జిఎంసీ బాలయోగి జడ్పి సమావేశ మందిరంలో జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసన మండలి ఈ సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరా బత్తుల రాజశేఖరం, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్ రాజ్, తూర్పుగోదావరి జిల్లా డీఆర్వో టీ.సీతారామమూర్తి, డా.బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా డీఆర్వో కె.మాధవి, జగ్గంపేట, అనపర్తి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణ రావు, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత సోమవారం అనారోగ్యంతో మరణించిన కాకినాడ యంపిడిఓ బి.కృష్ణ గోపాల్ అకాల మృతికి సంతాపంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. అనంతరం జడ్పి చైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సహాయం దూరమౌతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైఎస్ఆర్సిపీ జడ్పిటీసి సభ్యులు డిమాండు చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండళ్లలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జడ్పి సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అందుకు వ్యతిరేకించగా, వైసీసీ ప్రజాప్రతినిధులు నిరసన ప్రకటిస్తూ సభ నుండి వాకవుట్ చేసారు. జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పిపిపి విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్సి, ఎస్టీ, బిసి లకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు కావని వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేయగా, నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందు పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సమర్థించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జడ్పి చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల సమర్థనతో ఆమోదం పొందింది. అనంతరం జరిగిన అంజెండా అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలకు ఎదుర్కొంటున్న యూరియా కొరత పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, గడచిన మూడేళ్లలో జరిగిన యూరియా సరఫరా, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కొరతకు కారణాలపై అధికారులను వివరణ కోరారు. కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి విజకుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్ లో 3వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేయడం జరిగిందని, అయితే పానిక్ పర్జేజెస్ కారణంగా కొరత ఎదురౌతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతుల అవసరాలకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. యూరియా వినియోగం తగ్గించడం, ఖర్చు తగ్గించే నానో యూరియా వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని సభ్యులు సూచించారు. అలాగే ఎరువుల బ్లాక్ మార్కెంగ్ కు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాధారం పై పంటలు సాగు చేసే ఏజెన్సీ ప్రాంత రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏజెన్సీ మండలాల ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. నాణ్యత లేని విత్తనాల కారణంగా పిఠాపురం నియోజక వర్గంలో పత్తి సాగు చేసిన రైతులు నష్టపోతున్న విషయాన్ని సభ్యులు ప్రస్తావించగా, లామ్, డాట్ సెంటర్ల శాస్త్రవేత్తల బృందం ఈ అంశంపై పరిశీలన చేసిందని, బృందం నివేదిక అధారంగా రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సభ్యులకు తెలిపారు. ఇరిగేషన్ అంశం చర్చలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ ఖరీఫ్ లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టియంసిలు నీరు సరఫరా చేయడం జరిగిందని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్ ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను కూడా అగ్మెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సాగునీటి వ్యవస్థల పటిష్టీకరణ, బ్యారేజి రిపేర్లు, పంపిణీ కాల్వల నిర్వహణకు వివిధ నిధులతో చేపట్టిన పనులను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆలమూరు మండలంలోని లంక భూముల్లోని మట్టిని ఇటుక బట్టీల కోసం లోతుగా త్రవ్వేస్తున్నారని, దీని వల్ల దొండ, ఇతర కూరగాయల పంటల సాగు కనుమరుగౌతోందని, దీనిని నియంత్రించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అధికారులను కోరారు. గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాలు ఎక్కడో దూరంగా ఉన్న అమలాపురం ఇరిగేషన్ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల అధికారుల పర్యవేక్షణకు, రైతుల సమస్యల పరిష్కారానికి తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున, ఈ మండలాలను హెడ్ వర్క్స్ డివిజన్ పరిధిలోకి మార్చాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రతిపాదనకు సభ ఆమోదం తెలిపి, ఈ మేరకు ఈ.ఎన్.సి. ని కోరేందుకు నిర్ణయించింది. గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనలు సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటిడిఏ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జడ్పిటీసీలు కోరగా, అందుకు ఐటిడిఏ పిఓ స్మరన్ రాజ్ అంగీకరించారు. అలాగే ఏజెన్సీ మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో తమకు ప్రోటోకాల్ పాటించడం లేదని జడ్పిటిసి సభ్యులు ఆవేదన వ్యక్తం చేయగా, ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక సంస్థల సభ్యులకు ప్రోటోకాల్ మర్యాదలను అధికారులు తప్పని సరిగా పాటించాలని జడ్పీ చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో అనారోగ్యం, ప్రమాదాల కారణంగా జరుగుతున్న పిల్లల మరణాల పట్ల తల్లిదండ్రులు ఆందోళనగా ఉన్నారని, హాస్టళ్లలో పిల్లల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లు, పాఠశాలలను జడ్పిటిసీలు తనిఖీ చేసేందుకు అనుమతించాలని సభ్యులు ఐటిడిఏ పిఓ ను కోరారు.వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారితీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జడ్పిటిసి కోరగా, ఈ అంశంపై కాకినాడ జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఐనవిల్లి మండలంలో 2 బ్రాందీ షాపులు అనుమతించగా, పుట్టగొడుగుల్లా విస్తరించి, అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్న 102 బెల్ట్ షాపులను నియంత్రించి విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని జడ్పిటిసి కోరారు.

తదుపరి సభను ముగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన సభ్యులకు, అధికారులకు జడ్పి చైర్మన్ విపర్తి వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలిపి సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

## భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగానే భావిస్తున్నాం

### ఏలూరి సుబ్రమణ్యం

### కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు




కాకినాడ అక్టోబర్ 08 భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ మంగళవారం కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి పృధ్వీరాజ్ మాట్లాడుతూ ఈ దాడి న్యాయవ్యవస్థ పై జరిగిన దాడిగా అభివర్ణించారు. దీనిపై భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనల వల్ల న్యాయవ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఐ ఎల్ ఏ జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరి రావు మాట్లాడుతూ న్యాయవాద రక్షణ చట్టాన్ని కేంద్రం తక్షణం ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వసంతకుమారి కుంచే శ్రీహరి జేవి రమణ మంగా వెంకట శివరామకృష్ణ, సరోజ బండి నరేంద్ర, దివ్యశ్రీ, ఎన్ సంజీవ్ కుమార్, స్వామి ముఖేష్ కుటుంబరావు పివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

### భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు

విశాఖపట్నం,అక్టోబర్8: మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. 9.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు..10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 11.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరుతారు.. 2 గంటలకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం చేరుకుంటారు.. అక్కడ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తారు.. మధ్యాహ్నం 2.45 తిరిగి అక్కడ నుంచి బయలుదేరుతారు.. 04.15 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 04.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 6 గంటలకు బెంగుళూరుకు చేరుకుంటారు.. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన అనుమతి లభించింది. రూట్ మార్పు..18 కండీషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు ప్రతిపాదించిన మార్గంలోనే జగన్ పర్యటన నిర్వహించేందుకు వైసీపీ నాయకత్వం అంగీకరించింది. ఈ అంశంపై మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్మోహన్ రెడ్డి కలవకుండా చూసేందుకు పోలీసులు రూట్ మార్చారు.

## వైద్యులు సమాజానికి నిశ్శబ్ద శక్తి స్తంభాలు ..స్వామి పరిపూర్ణనంద

కాకినాడ అక్టోబర్ 08స్థానిక శ్రీ పీఠం లో స్వామి పరిపూర్ణనంద ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన దసరా శరన్నవరాత్రులను కనివిని ఎరగని రీతిలో కొన్ని వేల మంది మహిళల తో మన సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేపట్టిన ×మహా శక్తి యాగం అద్భుతవిజయం సాధించిన సందర్భంగా కాకినాడ కి చెందిన ప్రముఖ వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ, డా వీరభద్ర రావు, డా నర్సింగ్,చక్రవర్తి, నిమ్మకాయల వెంకటేశ్వర రావు తదితరులు స్వామిజి కి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి పరిపూర్ణనంద మాట్లాడుతూ "వైద్య వృత్తి సమాజంలో అత్యంత పవిత్రమైనది మరియు కీలకమైనదిగా పరిగణించబడుతుందని,మన కాకినాడ నగరంలో గత రెండున్నర దశాబ్దాలుగా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన డా అడ్డాల సత్యనారాయణ , డా వీరభద్ర రావు, డా నర్సింగ్,లాంటి వైద్యులు కేవలం రోగులకు చికిత్స అందించడమే కాకుండా, సమాజ ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం అనేక విధులు నిర్వర్తించారని అభినందించారు.



ప్రమాదంలో ఉన్న వారిని కాపాడటం మరియు వారికి సరైన చికిత్స అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యం అని, కష్ట సమయాల్లో మరియు అత్యవసర పరిస్థితుల్లో సామాజిక బాధ్యతను గుర్తించి, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి రోగిని కరుణతో చూస్తూ సేవలు అందించాలని కోరారు,వ్యాధులు రాకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు, శుభ్రత , ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి అవగాహన కల్పించడం,ప్రజారోగ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం , ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం, మరియు మహమ్మారులు , ఆరోగ్య సంక్షోభాల సమయంలో ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలబడటం, అలాగే వైద్య చికిత్సలో అత్యున్నత ప్రమాణాలను పాటించడం మరియు రోగి భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం చేయాలని కోరారు. అనాథలు మరియు వృద్ధులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించడం, వారికి అవసరమైన మందులు, శస్త్రచికిత్సలు అందుబాటులో ఉంచడం చేయాలని, వైద్యులు సమాజానికి నిశ్శబ్ద శక్తి స్తంభాలు వంటివారని, వారు చేసే త్యాగాలు మరియు నిరంతర సేవ సమాజ ఆరోగ్యానికి పునాది అని అన్నారు. అనంతరం స్వామి పరిపూర్ణనంద వైద్యులను ఆశీర్వదించి, ఐశ్వర్యాంబిక తల్లి ప్రసాదాలను, కడియాలను అందజేసారు.

## తపాలా బిళ్ళల సేకరణ అలవాటుగా మార్చుకోవాలిడిఎఫ్ఓ రామచంద్ర రావు

కాకినాడ, అక్టోబర్ 08 సాంకేతికత పెరుగుతున్న క్రమంలో ప్రతీ ఒక్కరూ తపాలా బిళ్ళల సేకరణను మంచి అలవాటుగా మార్చుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ రామచంద్రరావు సూచించారు. తపాల శాఖ తరచుగా విడుదల చేసే స్టాంపులు వల్ల ఆ ప్రాచీనమైన కళ అజరామంగా భావితరాలకు అందాలని డిఎఫ్ఓ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక సినిమా రోడ్డులోని సూర్యకళా మందిరంలో బుధవారం ఫిలోత్సవం–2025 "జిల్లా స్థాయి పిలాటలిక్ ఎగ్జిబిషన్ (తపాలా బిళ్ళల ప్రదర్శన)" కార్యక్రమం తపాలా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఫిలాటలీ) జి శివ నాగరాజు మాట్లాడుతూ మొబైల్ ఫోనులు, అంతర్జాలం వేగముగా విస్తరించి, వ్యక్తిగత ఉత్తరాలు పూర్తిగా అంతరించిపోయే ఈ దశలో కూడా పిలాటలీ అభిరుచి గల అభిమానులు, ఔత్సాహికులు ఒకే వేదికపై తరచూ ఇలా ప్రదర్శనల ద్వారా ఈ కళకు జీవం పోస్తున్నారని కొనియాడారు. అలాగే పోస్టల్ స్టాంపులు విద్యార్థులలో ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. ముఖ్య అతిథి జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రరావు మాట్లాడుతూ ఈ ఫిలాటలీ అభిరుచి అతి ప్రాచీనమైనదని, తపాలా శాఖ తరచుగా విడుదల చేసే స్టాంపుల వలన ఈ కళ అజరామరంగా భావితరాలకు అందాలని ఆకాంక్షించారు. కాకినాడ డివిజనల్ సూపరింటెండెంట్ కె కృష్ణ తపాలా శాఖచే స్వయంగా నిర్వహింపబడుతున్న ఫిలాటలిక్ ఎగ్జిబిషన్ అని, కాకినాడలో గల అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అరుదైన తపాలా బిళ్ళల ప్రదర్శనను తిలకించి ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఫిలాటలిక్ ఎగ్జిబిషన్ గురువారం కూడా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ప్రదర్శనను అందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పోస్టల్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ (హెడ్ క్వార్టర్స్) గంటి రామకృష్ణ, సామర్లకోట అసిస్టెంట్ పోస్టర్ సూపర్డెంట్ పివి రమణమూర్తి, సామర్లకోట అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ డి అనిల్ అంబేద్కర్ కుమార్, పోస్ట్సు ఇన్స్పెక్టర్ ముదుగు లక్ష్మణ్ కుమార్, పెద్దాపురం పోస్టల్ ఇన్స్పెక్టర్ బి బ్రహ్మం నాయక్, పబ్లిక్ గ్రీవెన్సెస్ ఇన్స్పెక్టర్ బి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోస్టల్ స్టాంపుల ప్రదర్శనకు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఔత్సాహికులు, పిలాటలిస్టు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది



కాకినాడ అక్టోబర్ 08 దుప్పట్ల పంపిణీరమణయ్యపేట కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో అప్పన సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులచే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ గతించిన పెద్దలను స్మరించుకుంటూ పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు దుప్పట్లను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాల వలన మరణించిన జీవులకు సద్గతి కలుగుతుందని సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ,విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు, అంగన్వాడీ కార్యకర్త అనురాధ, స్వామి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనకు ఇన్ని ఆంక్షలా

### 18 కండిషన్లు పెట్టారన్న మాజీమంత్రి అమర్‌నాథ్

విశాఖపట్నం,అక్టోబర్8:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు.ఈ మెడికల్ కాలేజీని 500 కోట్లతో నిర్మించ నున్నామని జీవో ఇచ్చాం.. ఈ జోవోను చూసి అయినా కూటమి నేతలు మాట్లాడాలి కదా అని ప్రశ్నించారు. నర్సీపట్నంలో ల్యాండ్ లేదని, కాలేజీ లేదని, పర్మిషన్లు లేవని అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడిన నేతలు అంతా జగన్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు.

# వైఎస్సార్సీపీ ఎస్సీ విభాగం కార్యవర్గ సమావేశం



నందికొట్కూరు అక్టోబర్ 08:-నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్,వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మార్కెట్ రాజు (పుల్లయ్య),మాజీ 80 బన్నూరు సోసైటి చైర్మన్,మాజీ సర్పంచ్ వై.వి. రమణ,పట్టణ ఎస్సీ అధ్యక్షులు చరణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ,నంద్యాల పట్టణంలో రేపు ఉదయం 10 గంటలకు తేజస్వని హోటల్లో (రైతుబజార్ ఆపోజిట్) జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య అథిదులుగా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబునందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్ ఎస్సీ సామాజిక వర్గం ఆధ్వర్యంలో సమావేశానికి హాజరుకానున్నారు.అనంతరం పార్టీ బలోపేతం పై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.కావున నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ ప్రజాప్రతినిధులు,ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు గ్రామ ఎస్సీ నాయకులు తప్పక హాజరుకావలని తెలియచేశారు..ఈ కార్యక్రమంలో నాయకులు క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు ల్యాబ్ రవి,పట్టణ ప్రధాన కార్యదర్శి కేశవ్, కార్యదర్శి కిషోర్, స్టూడెంట్ ప్రెసిడెంట్ శశాంక్ ఎలీషా చంద్ర శేఖర్ జయన్న వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఆర్ నగర్ లో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



నందికొట్కూరు అక్టోబర్ 08:-రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ నందికొట్కూర్ పట్టణంలోని బి ఆర్ ఆర్ నగర్ లో నందికొట్కూరు సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మరియు పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ కృష్ణవేణి అమ్మ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 15 వార్డు, ఇంచార్జ్ బ్రహ్మయ్య ఆచారి, డీలర్ సత్యం,గిరి,మీనాక్షి దేవి, ప్రసన్నారెడ్డి,చెందిల్ కుమార్,ఆర్ఎంపీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞానిధి అడివి బాపిరాజు .. ఎంపీ పాక



భీమవరం అక్టోబర్ 08: సాహితీ, కళామతల్లికి ముద్దుబిడ్డ, బహుముఖ ప్రజ్ఞానిధి అడవి బాపిరాజు అని రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. సర్వకళ పరంగతులు శశికళరధకులు భీమవరం వాసి అడవి బాపిరాజు జయంతి కార్యక్రమాన్ని అరసవల్లి ఈశ్వరమ్మ వీర వెంకట ఆచారి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎంపీ సత్యనారాయణ మాట్లాడుతూ బాపిరాజు వ్యక్తి కాదు, మహాశక్తి అని, ఆయన రచనలు గొనాగన్న రెడ్డి, హిమబిందు, నారాయణ ప్రపంచపు అంచులలో పాఠకుల హృదయాల్లో నిలిచిపోయయని, తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచారంలోనున్న "బావా బావా పన్నీరు" పాట ఈయన వ్రాసిందేనని, సన్నిహితులు, సమకాలీన సాహితీవేత్తలు ఈయన్ని ముద్దుగా "బాపి బావ" అని పిలిచేవారన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిక్కన, సముద్ర గుప్తుడు లాంటి చిత్రాలు గీశారని, 1939లో సినీ రంగప్రవేశం చేసి అనసూయ, ధ్రువ విజయం, మీరాబాయి లాంటి సినిమాలకు కళాదర్శకత్వం చేశారని అన్నారు. రచయిత కలిగొట్ల గోపాల శర్మ, కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ బాపిరాజు చిన్నతనం నుంచే సాహిత్యంపై ఆసక్తి చూపేవారని, భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశారని అన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కే చాన్ భాషా, దాసాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ ద్వారపురెడ్డి త్రివిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించినఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం



నందికొట్కూరు అక్టోబర్ 08:-కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాధ్యులనీ,సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా,చేత గాకపోతే తప్పుకోండి,పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం,జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు,వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్ల సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు.కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ నీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు ఎంపీ వెంట పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:సిఐటియు

నందికొట్కూర్ అక్టోబర్ 08:-నందికొట్కూరు,కడప జిల్లాలో ఆళ్లగడ్డ డిపోకు చెందిన హెయిర్ బస్సు డ్రైవర్ మహమ్మద్ రఫీ పై దాడి చేసిన వారిపై వెంటనే అటెంప్ట్ మర్డర్ కేస్ నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు,సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, డిమాండ్ చేశారు,బుధవారం మరొక్క సారి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులను నిలిపి ఆందోళన చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు అంజిబాబు అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరావు, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ,సిపిఎం నాయకులు పి.పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగింది,ఆరోజు నుంచి కూటమి ప్రభుత్వం బస్సుల సంఖ్య పెంచకుండా ఉన్న బస్సులు తిరగడంతో డ్రైవర్లకు,కండక్టర్లకు,రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయని అన్నారు, నిన్న కడప జిల్లా కొవ్వూరు సమీపంలో హెర్బన్ లో అప్పటికే 120 మంది ప్రయాణికులు ఉన్నారని నిలబడే అవకాశం కూడా లేదని అందుకు వెనక బస్సుకు రావాలని డ్రైవర్ తెలియజేసి బస్సు ఆపకుండా ముందుకు వెళ్లడంతో కొంతమంది ప్రజలను సమీకరించి వెంటబడి బస్సును ఆపి మహమ్మద్ రఫీ అనే డ్రైవర్ పై దాడి చేసి తల పగలగొట్టడం చాలా దుర్మార్గమైన



చర్య అని రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు జరగడం వలన డ్రైవర్లు,కండక్టర్లు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు, ప్రయాణికులకు ఏ ఇబ్బందులు కలిగిన అధికారులకు ఫోన్ చేయడం మంచిదే అయితే డ్రైవర్లకు, కండక్టర్లకు,రక్షణ కల్పించడం కూడా ప్రధానమైన అంశమని ఒక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులపై ప్రయాణికులు ఈ విధంగా దాడులకు పాల్పడుతుంటే వారి పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని ప్రజలు డ్రైవర్ల పైన,కండక్టర్ల పైన, దాడులకు పాల్పడితే జైలుకు వెళ్లేలా చట్టం ఉందని అటువంటి చట్టాన్ని అమలు చేయకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి ఆర్టీసీ బస్టాండ్ లో హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సుకు స్టిక్కర్ లేదా రాతపూర్వక హెచ్చరిక గుర్తు చేసేలాగా రాయించాలని అన్నారు,దాడి చేసిన వారిపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసేంతవరకు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు,అనంతరం డిపో ఎస్టిఐ డిఎం షఫీ గారికి, ఎస్ఐ సురేష్ బాబుకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెయిర్ బస్సు వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బయ్య,రవి,నాగేషు,అంజి,రాజు,శేషు గౌడు,నాగార్జున గౌడ్,పరశు రాం,మురళి,కే.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టులో దాడిని ఖండిస్తున్నాం

## ఎస్ యుపి డీ ఎస్ యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి

నందికొట్కూర్ అక్టోబర్ 08:-భారతదేశపు న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణం అని పి డీ ఎస్ యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి అన్నారు. ఎస్ యుబుధవారం నాడు స్థానిక శ్రీ నంది జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.మర్రిస్వామి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి ఈరోజు సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఒక లాయర్ ప్రత్యక్షంగా తన చెప్పుతో దాడి చేయాలని ప్రయత్నించటం ఆనాగరికత,చదువుకున్న నిరక్షరాస్యుడు ఇంతటి అఘాయిత్యానికి పాల్పడటం దుర్మార్గం.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ దాడి రాజ్యాంగం మీద,భారత పార్లమెంట్ మీద,భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించి,ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నాం.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే ఇలా జరిగితే, సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని అన్నారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ వచ్చారని,ఇప్పుడు బహిరంగంగా సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి పాల్పడడం రాజ్యాంగానికి,దేశ ప్రజలకు అవమానమని పేర్కొన్నారు. సిజెఐ పై దాడిని ఒక వ్యక్తి చేసిన దాడిగా చూడకూడదని బిజెపి సంఘపరివార శక్తులు సమాజంలో నింపుతున్న మతోన్మాద విష బీజాల ఫలితమేనన్నారు.జస్టిస్ బిఆర్ గవాయి తల్లిని ఐదు రోజుల క్రిందట ఆర్ఎస్ఎస్ సభలకు పిలిచిన ఆమెని రాకరించారని ఆ ద్వేషంతోనే దాడికి పాల్పడ్డారని తెలియజేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జేబీవుల్ల, డివిజన్ సహాయ కార్యదర్శులు శివ,ఖలీల్ విద్యార్థులు పాల్గొన్నారు.





# జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి రాజ్యాంగంపై దాడే, భారతదేశానికి ఒక హెచ్చరిక.

## దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

## ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ

నర్సాపురం అక్టోబర్ 08:దేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడి దేశ రాజ్యాంగంపై దాడే అని, ఈ దాడి దేశ భవిష్యత్తు పట్ల మతోన్మాదుల హెచ్చరికను తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ అభిప్రాపడ్డారు. జస్టిస్ బీ.ఆర్.గవాయ్ పై జరిగిన మతోన్మాద దాడిని ఖండిస్తూ బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. సనాతన ధర్మ ముసుగులో సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బీ. ఆర్ గవాయ్ జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని



నిందితుడిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా, దళితులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా చిన్న చూపు తప్పడం లేదని అసహనం వ్యక్తం చేసారు. దేశ అత్యున్నత న్యాయ స్థాన చీఫ్ జస్టిస్ మీదనే దాడికి ప్రయత్నించారంటే ఒక సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదన్నారు. ఇటువంటి సంఘటనలు పునవృతం కాకుండా ఉండాలంటే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# పీఎం మత్స్య సంపద యోజన పథకానికి విరివిగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: అక్టోబర్ 08 బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన పీ.ఎం.ఎం.ఎస్.వై పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశాన్ని సంబంధిత కమిటీ సభ్యులతో నిర్వహించి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి.ఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా వివిధ సబ్సిడీ రుణాలను పొంది లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పీఎంఎంఎస్ వై పథకం ద్వారా రుణాన్ని పొందే జనరల్ కేటగిరీ లబ్ధిదారులు 50% బ్యాంకు రుణం, 40% సబ్సిడీ, 10% లబ్ధిదారుడు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని, అలాగే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 30% బ్యాంకు రుణం, 60 శాతం సబ్సిడీ, 10% లబ్ధిదారులు వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈరోజు నిర్వహించిన సమావేశంలో 12 పథకాలకు సంబంధించి అందిన 110 దరఖాస్తులలో, పది పథకాలకు సంబంధించి 100 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. వీటిలో సీవీడ్ కల్చర్ సాగుకు యూనిట్ ధర రూ.15 వేలు కాగా ఒక వెయ్యి యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 42 మంది దరఖాస్తు చేసుకోగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐస్ బాక్స్‌తో మోటార్ సైకిళ్ళు యూనిట్ ధర రూ.75 వేలు కాగా 6 యూనిట్లు అందుబాటులో ఉండగా 17 దరఖాస్తులు అందాయని అర్హత కలిగిన 6 మందికి మంజూరు చేయడం జరిగింది అన్నారు. చేపల అమ్మకం కోసం ఇ-రిక్షాలు సహా ఐస్ బాక్స్‌తో కూడిన మూడు చక్రాల వాహనం యూనిట్ ధర రూ.3 లక్షలు కాగా 16 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని అందిన ఐదు దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సాంప్రదాయ మత్స్యకారులకు పడవలు, వలలు యూనిట్ ధర రూ.5 లక్షలు కాగా 80 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేస్తున్న 13 మందికి మంజూరు చేయడం జరిగింది అన్నారు. చేపల కియోస్క్‌లు నిర్మాణాల యూనిట్ ధర రూ.10 లక్షలు కాగా 23 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని వీటి ఏర్పాటుకు అందిన ఏడు దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. ఇన్సులేటెడ్ వాహనాలు యూనిట్ ధర రూ.20 లక్షలు కాగా 4 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని వచ్చిన దరఖాస్తులలో నాలుగు దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్స్ - స్టేషనరీ/కంటైనర్ / మొబైల్ యూనిట్ ధర రూ.20 లక్షలు కాగా ఐదు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, అందిన ఏడు దరఖాస్తుల్లో ఐదింటిని ఆమోదించడం జరిగిందన్నారు. ఫిష్ వాల్యూ యాడ్ ఎంటర్‌ప్రైజెస్ యూనిట్ ధర రూ.50 లక్షలు కాగా నాలుగు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, అందిన ఒక్క దరఖాస్తును ఆమోదించడం జరిగిందన్నారు. లార్జ్ ఆర్ ఏ ఎస్ - రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ స్థాపన యూనిట్ ధర రూ.50 లక్షలు కాగా, మూడు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని అందిన ఒక్క దరఖాస్తును ఆమోదించడం జరిగిందన్నారు. ఫిష్ రిటైల్ హబ్ నిర్మాణం యూనిట్ ధర ఒక కోటి రూపాయలు కాగా అందుబాటులో నాలుగు యూనిట్లు ఉన్నాయని యూనిట్ స్థాపనకు అందిన ఒక దరఖాస్తును ఆమోదించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ మరియు అప్పడ జిల్లా నోడల్ అధికారి పి.సురేష్, జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఏ.నాగరాజు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఫిషరీష్ ఏడీలు, ఎఫ్డివోలు, ఆక్వా రైతుల ప్రతినిధి వాతాడి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001, A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com